(02203

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

ఏజంట్లు కావలెను

ఈ క్రింది స్థలాలలో గోలకొండ పత్రికను వారి స్వంత బాధ్యతలపై విక్రయించుటకు ఏజంట్లు కావలయును.

1. సుల్తానాబాద్ 3. బోథ్ 5. మంచిర్యాల
2. ఆదిలాబాద్ 4. ఇచ్చోడ 6. నర్సాపూర్

సర్క్యులేషన్ మేనేజరు

అబ్దుల్లాపై ఆంక్షలు: లోహియా సమర్థన

కలకత్తా, మే 12

ప్రభుత్వాన్ని విమర్శించవలసిన అవసరము లేని కొద్ది సందర్భాలలోను షేక్ అబ్దుల్లా నిర్బంధము ఒకటని పార్లమెంటు సభ్యుడు డాక్టరు రామ మనోహర్ లోహియా షేక్ అబ్దుల్లా నిర్బంధముపై వ్యాఖ్యానించారు. కాశ్మీరు సమస్యను ప్రక్కకు నెట్టి, ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య రాజకీయ కృషి చేయగలడని ఆశించానని, కాని అలా జరగలేదు అయిందనీ లోహియా అన్నారు. షేక్ నిర్బంధముపై తను చెప్పవలసినదేమీ లేదని ఆయన విలేఖరులతో అన్నారు.

సంపుటి 18 సంచిక 125 • హైదరాబాద్ 1965 మే 13 గురువారం 4 పేజీలు 7 పైసలు స్థాపితం: 1926 రి. నెం. 92

భారతప్రధాని శ్రీ లాల్ బహదూర్ కు మాస్కో లో అఖండ స్వాగతం

సర్వాలంకార శోభితమైన విమానాశ్రయంలో దిగగానే కోసిగిన్ ప్రభృతులకరచాలనం

ఉత్సాహపూరిత వాతావరణంలో శ్రీ శాస్త్రికి అశేష ప్రజల జయజయ ధ్వానాలు

మాస్కో, మే 12

సర్వాలంకార శోభితమైన మాస్కో విమానాశ్రయంలో ఉత్సాహపూరిత ప్రశాంత వాతావరణంలో, అతిథి రాకకు ఎదురు చూస్తూ, జయ జయ ధ్వానాలు చేసే అశేష ప్రజల సమక్షంలో - ప్రప్రథమ పర్యాయం వారంరోజుల అధికార పర్యటనకై రష్యా వచ్చిన భారత ప్రధానికి సోవియట్ నాయకులు అఖండ స్వాగతం తెలియజేశారు.

మాస్కో విమానాశ్రయంలో సోవియట్ ప్రధాని కోసిగిన్ ప్రధానిశాస్త్రి విమానం దిగగానే వెళ్ళి కరచాలనము చేసి స్వాగతం చెప్పారు. "సోవియట్ యూనియన్ మీ రాకకై యెదురు చూస్తున్న"దన్నారు. విమానాశ్రయం రెండు దేశాల పతాకాలతో అలంకరింపబడింది. ఇండియా-రష్యాల స్నేహం చిరకాలం వర్ధిల్లాలని వ్రాయబడిన బ్యానర్లుఉంచబడినవి.

మాస్కోగారిజన్ సైనికదళం సైనిక వందనాన్ని శ్రీ శాస్త్రి స్వీకరించారు. రెండు దేశాల జాతీయ గీతాలు ఆలపించబడినవి. ఆహ్లాదకరమైనవాతావరణంలో శ్రీ శాస్త్రిని తీసుకొని వచ్చిన ఎయిర్ ఇండియా విమానము భారత కాలమానం పగలు 2-33గంటలకు విమానాశ్రయంలో దిగింది. విమానాశ్రయంవద్దగుమిగూడిన ప్రజలు ఇండియా - సోవియట్ పతాకాలతో శాస్త్రికి స్వాగతంచెప్పారు. సోవియట్ నాయకులు మాస్కోలో నివసిస్తున్న భారతీయ ముఖ్యులు శాస్త్రికి పరిచయం చేయబడినారు. భారతీయ బాలికలు శాస్త్రికి పుష్పగుచ్ఛాల ఇచ్చారు. కోసిగిన్ వెంట శ్రీ శాస్త్రి లెనిన్ హిల్స్‌లో గల సోవియట్ ప్రధాని నివాస గృహానికి వెళ్ళారు. అక్కడి నుండి మాస్కో నగరమంతా కాన్పిస్తుంది. "మైత్రీ పూర్ణ భారత ప్రధానికి అభినందనలు" అని వీధుల్లో బ్యానర్లు కట్టబడినవి. పతాకాలతో అంకరింపబడినవి.

ఆఫ్రో-ఆసియా సభలలో చైనాచే భారత విరుద్ధప్రచారం

భారత ప్రతినిధివర్గంచే నిరసన

ఘానా, మే 12

ప్రస్తుతం ఇక్కడ సమావేశములో వున్న వారుగో ఆఫ్రో-ఆసియాసమైక్య మహాసభలలో చైనా ప్రతినిధి వర్గం భారతదేశానికి వ్యతిరేకముగా కరపత్రాలను పంచిపెట్టిందని ఈ సభలలో పాల్గొంటున్న భారత ప్రతినిధి వర్గం సభల కార్యదర్శికి నిరసన తెలిపారు.

ఈ మహాసభల చైర్మన్ నాథెనియల్ వెల్ బ్యాక్ ఈ విషయములో వెంటనే దర్యాప్తు జరిపిస్తానని భారత ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

ఇంతకుపూర్వం ఘానా ప్రభుత్వం మహాసభలలో పాల్గొంటున్న ప్రతినిధి వర్గాలకు ఒక విజ్ఞప్తి చేస్తూ ప్రతినిధి వర్గాలు అత్యంతకరమైన ఎలాంటి చర్యలలోను కలుగజేసుకోకుండా సుహృద్భావాన్ని నెలకొల్పవలసిందని కోరింది.

కాని చైనా ప్రతినిధివర్గం ఈ విజ్ఞప్తికి విరుద్ధముగా ప్రవర్తించిందన్నిమహాసభల కార్యవర్గము అభిప్రాయపడుతున్నది.

ఆసియాదేశాలకు అట్లాంటిక్ కూటమి దేశాల సహాయం

బ్రిటిషుప్రధాని స్వీకరణ

లండన్, మే 12

అణుఆయుధాలులేని హిందూమహాసముద్ర ప్రాంతాల దేశాలకు ఇంకా ఇతరఆసియాదేశాలకుఅణుఆయుధశక్తి వున్న దేశాలుఎలాంటిసంరక్షణకలిగించాలో అనే అంశంపై అంతర్జాతీయ చర్చ జరగడం అవసరమని నిన్న బ్రిటిషు ప్రధాని హెరాల్డు విల్సన్ ప్రకటించారు.

ఈ చర్చల ఉద్దేశ్యం అణుఆయుధాలున్న దేశాలపై ఆంక్షలువిధించి, అణుఆయుధాలులేని దేశాలు ఆకస్మాత్తుగా అణుఆయుధాలను ఉత్పత్తిచేసే విధముగా మారకుండా తీసుకొనేచర్యలకు దారితీస్తుందని విల్సన్ పార్లమెంటులో చెప్పారు.

అట్లాంటిక్ అణుశక్తి బలాలకు సంబంధించిన విల్సన్ ప్రతిపాదనల ద్వారా నాటో పాంతాల అవలిదేశాలలోని పరిస్థితిని ఏవిధముగా ఎదుర్కొదలుచుకున్నారని విల్సన్‌ని ప్రశ్నించినపుడు విల్సన్ పైవిధముగా సమాధానమిచ్చారు.

కేరళ వ్యవహారాల కోసం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 12

కేరళలో అభివృద్ధి పథకాలు త్వరితగతిని అమలుజరిగేటట్లు చూడటానికి తేళియాంగళాళ, ఆర్థికశాఖ, పరిశ్రమలశాఖ, ఆహారశాఖ మంత్రులతో ఒక కాబినెట్ సబ్ కమిటీ నియమించబడిందని దేశియాంగళాళలోని మంత్రి శ్రీ వాధీ నిన్న రాజ్యసభలో హామీయిచ్చారు.

కేరళనుంచి ఎన్నికయిన పార్లమెంటు సభ్యులతోసహా 45 మంది పార్లమెంటు సభ్యులతో కూడిన కమిటీతో తరచు సంప్రదించి పనిచేస్తామని కూడా హామీ ఇచ్చారు.

కేరళలో రాష్ట్రపతి పరిపాలనను గురించిన బిల్లును ఆమోదానికి పెడుతూ అధ్యక్ష పరిపాలనవల్ల కేరళ ఆర్థికాభివృద్ధి కుంటుపడబోదని చెప్పారు.

అనుసూచిత జాతుల పట్టిక సవరణకు ప్రభుత్వ చర్య

న్యూఢిల్లీ, మే 12

షెడ్యూలు కులాలు, జాతుల పట్టికను తిరిగి సవరించడానికి ప్రభుత్వము చర్యలు ప్రారంభించిందని నేడు లోకసభలో న్యాయశాఖామంత్రి శ్రీ అశోక్ సేన్ తెలిపారు.

మహారాష్ట్రలోని ఆరు జిల్లాలలో 32 జాతులను షెడ్యూలు జాతులుగా పరిగణిస్తున్నారు. ఇవి జిల్లాల్లో యీ పద్ధతిలేదు. ఇలాంటి వ్యత్యాసాలేఇతర రాష్ట్రాల్లోకూడ వున్నాయి. న్యాయశాఖకు సంబంధించిన ఒక కమిటీ యీ విషయాన్నిపరిశీలిస్తున్నదనీ ఒకసమగ్ర శాసనంచేసి లోపాలను,వ్యత్యాసాలను తొలగించేందుకు యీ కమిటీ చర్య తీసుకోగలదని శ్రీ సేన్ అన్నారు.

రివాల్వర్ మాహాత్మ్యంవల్ల అదృశ్యమైన వజ్రం లభ్ధి

హైదరాబాద్, మే 12

మొహరము ఉత్సవాల సందర్భములో యాకుత్‌పురాలోని బాబా ఆలం ఆలవ వద్ద నేటి మధ్యాహ్నము ఒక పోలీసు రివాల్వర్ ప్రజలలో కొంత భయోత్పాతము కలిగించింది. అక్కడి ఆరు వజ్రాలలోను ఒకటి కనిపించక పోవడముతో ప్రజలలో ఆందోళన ప్రారంభమైంది. ఈవజ్రం విలువ కోటిన్నర రూపాయలుంటుంది.

వజ్రము కనిపించడము లేదని తెలియగానే బందోబస్తులో ఉన్న సర్కిల్ ఇనస్పెక్టరు శ్రీ యమ్. సత్యనారాయణ నాయుడు హుటాహుటిగా తోటాలు నిలిపిన రివాల్వరు పట్టుకొని ఆ ప్రాంతానికి పరుగెత్తారు. ద్వారాలన్నీ ఎక్కడి వక్కడ మూసేసి, అక్కడ చేరిన 40 మందిలో ఎవరు కదిలినా కాల్చేస్తానని బెదరించి, సోదా ప్రారంభించారు. సోదా ప్రారంభమైన 10 నిమిషాలలో ఆ వజ్రము నేలమీద పడి ఉంది. దొంగిలించినవాడు గాభరావడి ఆపని చేశాడని ఊహిస్తున్నారు.

ఈ ఆరు వజ్రాలు కుతుబ్‌షాహి కాలమునాటివి. మధ్యాహ్నము 1-00 గంట ప్రాంతములో ఆలమ్‌ను విశ్రాంతి ప్రదేశానికి తీసికొని వెళ్ళవలసిన సమయములో ఈ వజ్రము కనిపించలేదు ఈ సంఘటనవల్ల ఆలం ఊరేగింపు అరగంట ఆలస్యమైంది.

నిజాం సవాయిజంకు ఈ సమాచారము తెలిపినప్పుడు ఉన స్పెక్టరు నాయుడు కృషివల్ల శుభము వెలిబుచ్చారు.

మాజీ కాశ్మీర్ ప్రధాని బక్షిపై 36 ఆరోపణలు

పదింటికి వెంటనే జవాబు లివ్వాలని బక్షికి తాఖీదు

శ్రీనగర్, మే 12

మాజీ కాశ్మీర్ ప్రధానమంత్రి బక్షిపై అవినీతిని గురించిన ఆరోపణల గురించి ప్రాసిక్యూషన్ వారు అప్పుడే సమాచారాన్ని ఎంక్వయిరీ కమిషన్‌కు అందజేశారని, బక్షిని మరి ముగ్గురను కమిషన్‌కు ఆ పది ఆరోపణలకు జవాబివ్వాలని కమిషన్ నిర్ణయించినట్లు జస్టిస్ రాజగోపాల అయ్యంగార్ ఇక్కడ ప్రకటించారు.

14 వ తేదిన ఈ నేరారోపణలపై ప్రాసిక్యూషన్ వాదనలను కమిషన్ వింటుంది.

మరో 26 ఆరోపణలగురించిన సమాచారం అందజేయడానికి కూడా తారీఖులు నిర్ణయించబడినాయి.

కలకత్తా, మే 12

జూన్‌వాల్వ లేదీనుండి ప్రధాని లాల్ బహద్దూర్ శాస్త్రి అస్సాములో మూడురోజులు మకాంచేస్తారు. ఈసందర్భంగా ఉత్తరాఖండ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు శ్రీకారంభోత్సవంచేస్తారు.

ఢిల్లీ - అమృత్‌సర్ మెయిల్ పట్టాల తప్పి 13మందికిగాయాలు

న్యూఢిల్లీ, మే 12

ఇక్కడకు 20 మైళ్ళ దూరాన సోనాపేట్ సమీపాన సందెవ్‌కలన్‌వద్ద నేటి మధ్యాహ్నము ఢిల్లీ—అమృత్‌సర్ మెయిల్ పట్టాలు తప్పిన సంఘటనలో పదముగ్గురికి గాయాలు తగిలాయి

ఈ సందర్భములో ఆ మెయిల్ బండి ఇంజను, అయిదు బోగీలు పట్టాతప్పినవని ఉత్తర రైల్వే ప్రజాసంబంధాల అధికారి తెలుపుతున్నారు.

గాయాలు తగిలిన వారిలో ఒకరి పరిస్థితి తీవ్రముగా ఉన్నదనీ అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడనీ, మిగతా వారికి స్వల్ప గాయాలు తగిలాయని ఈ అధికారి వివరించారు.

ప్రయాణికుల సహాయార్థం ఢిల్లీ, అంబాలాలనుండి వెంటనే వేరే రైళ్ళు ప్రమాద స్థలానికి తరలించబడినవి. ఈ రైలుబండిలో పాలు, ఆహార పదార్థాలు మందులు మొదలగునవి తీసుకొని వైద్యులు, సహాయకులు వెళ్ళారు.

ఢిల్లీ వెళ్లాలనుకునే ప్రయాణికులను తిరుగు ప్రయాణం చేసే దుకు అనుమతించారు. వారి ప్రయాణ ఛార్జీలు కూడా వాపస్ ఇచ్చేఏర్పాటు జరిగింది.

ఈ లోగా కొన్ని ముఖ్యమయిన ప్రయాణికుల రైళ్ళ మార్గము మీరట్ మీదుగా అమృత్‌సర్ తరలించారు. రేపు ఉదయంకల్లా రైళ్ల రాకపోకలు మామూలుగా జరుగవచ్చునని అనుకుంటున్నారు.

ఉత్తరరైల్వే జనరల్ మేనేజర్, అంబాలా డివిజన్ రైల్వే కమిషనర్ కూడా ప్రమాద స్థలానికి వెళ్ళారు. ప్రమాద కారణంపై దర్యాప్తు జరుగుతున్నది.

షిల్లాంగ్‌లో తుపాన్ బీభత్సం

షిల్లాంగ్, మే 12

భారీ వర్షాలతో వచ్చిన తీవ్ర తుపాన్‌వల్ల షిలాంగ్‌లో బీభత్స పరిస్థితి ఏర్పడినది. ఇళ్ళు ఎన్నో మూలనుట్టమవగా, అనేక చెట్లు వేళ్ళతో సహా పెరికివేయబడినవి తంతిసౌకర్యాలు పూర్తిగా అంతమైనవి. తుపాను గంటన్నర వేగముతో వచ్చినట్టు తెలుస్తున్నది. ఇంఫాల్, గౌహతి వెళ్ళే విమానాలు రద్దుచేయబడినవి.

కలకత్తాను తుపాను తాకిడి

కలకత్తా, మే 12

గంటకు 73 కిలోమీటర్ల వేగంతో వీచే తీవ్రమైన గాలులతో కలకత్తా నగరానికి పరిసర ప్రాంతాలకు తగిలిన తుపానువల్ల రవాణా మరియు విమానసర్వీసులకు అంతరాయం ఏర్పడినది. ఈ తుపానుకు ఒక గోదాము కూలిపోగా ఇద్దరు గాయపడినారు. డల్‌హౌసీ స్క్వేర్‌లో ఒక భవనము యొక్క రెండంతస్థులు కూలిపోయినవి. ఈ సమయాన ఎవరూ గాయపడలేదు. వాతావరణం సరిగా లేనందున ఇండియన్ ఎయిర్‌లైన్స్ కలకత్తా- గౌహతి విమానం రద్దుచేయబడింది మరో విమానం రంగూన్‌కు మళ్ళించబడింది కలకత్తా రేవులో తుపాను సమసిపోయేవరకుఓడలు బయలుదేరరావని హెచ్చరిక ఇవ్వబడినది.

తోళ్ల పరిశ్రమకు హంగేరి సహాయం

హైదరాబాద్, మే 12

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ద్వారా తోళ్ళ పరిశ్రమకు హంగేరి పరిజ్ఞానము సాంకేతిక సంస్థ మెసర్ కాంట్లెక్స్ ఉత్పత్తి సరికరాలను సప్లయ్ చేయడానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ఫ్యాక్టరీ సామగ్రి ఇంజనీరింగ్ సామగ్రి సప్లయి పాకేజీ సహాయక రముపట్ల హంగేరి సంస్థ ఆసక్తి కనబరచింది.

ఆఫ్రో-ఆసియా సభలలో చైనాచే భారత విరుద్ధప్రచారం

భారత ప్రతినిధివర్గంచే నిరసన

ఘానా, మే 12

ప్రస్తుతం ఇక్కడ సమావేశములో వున్న వారుగో ఆఫ్రో-ఆసియాసమైక్య మహాసభలలో చైనా ప్రతినిధి వర్గం భారతదేశానికి వ్యతిరేకముగా కరపత్రాలను పంచిపెట్టిందని ఈ సభలలో పాల్గొంటున్న భారత ప్రతినిధి వర్గం సభల కార్యదర్శికి నిరసన తెలిపారు.

ఈ మహాసభల చైర్మన్ నాథెనియల్ వెల్ బ్యాక్ ఈ విషయములో వెంటనే దర్యాప్తు జరిపిస్తానని భారత ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

ఇంతకుపూర్వం ఘానా ప్రభుత్వం మహాసభలలో పాల్గొంటున్న ప్రతినిధి వర్గాలకు ఒక విజ్ఞప్తి చేస్తూ ప్రతినిధి వర్గాలు అత్యంతకరమైన ఎలాంటి చర్యలలోను కలుగజేసుకోకుండా సుహృద్భావాన్ని నెలకొల్పవలసిందని కోరింది.

కాని చైనా ప్రతినిధివర్గం ఈ విజ్ఞప్తికి విరుద్ధముగా ప్రవర్తించిందన్నిమహాసభల కార్యవర్గము అభిప్రాయపడుతున్నది.

సోవియట్ పత్రికలలో ప్రముఖంగా ప్రచురణ

మాస్కో, మే 12

ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఫొటోను ఆయన జాతీయ చరిత్రను నేడు మాస్కో పత్రికలు మొదటిపేజీలో ప్రముఖంగా ప్రచురించాయి.

రష్యన్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రవా' 'స్వాగతం' అనే శీర్షికక్రింద "ఇండియా-రష్యాల మధ్య చిరకాలం నుంచివున్న మిత్రత్వాన్ని శాస్త్రి రష్యా సందర్శన మరింత పటిష్ఠము చేయగలదు"అని వ్రాసింది.

మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వాన శ్రీ శాస్త్రి స్వాతంత్ర్య పోరాటములో ప్రముఖ పాత్ర వహించారనీ, బ్రిటిష్ ప్రభుత్వము ఆయనను అనేకసార్లు అరెస్టు చేసిందనీ, వ్రాశారు వ్రాసింది.

గత ఏప్రిల్ లో ఇండో-సోవియటు సాంస్కృతిక సంఘము సమావేశంలో ప్రధాని శాస్త్రి రష్యా అలీన విధానాన్ని సహజీవన సిద్ధాంతాలను ప్రశంసించిన విషయాన్ని ఈపత్రిక కొనియాడింది.

"సోవియటు స్లయ రష్యా"అనే మరో పత్రిక ఖ్వాజా అహ్మద్ అబ్బాస్ ఇండో-సోవియటు సంబంధాలపై వ్రాసిన వ్యాసాన్ని ప్రచురించింది. ఈ రెండు దేశాలమధ్య సహకారానికి విలాయ్ ప్రారంభము మాత్రమేననీ, భవిష్యత్తులో ఈసహకారము మరింత పెంపొందగలదని ఈపత్రిక వ్రాసింది.

నిన్న లోకసభలో ప్రధాని చేసిన ప్రసంగం భాగాలనుకూడా మాస్కో పత్రికలలో ప్రచురించారు.

పార్లమెంటులోని అన్ని వర్గాల నాయకులు ప్రధాని శాస్త్రి రష్యా యాత్రి విజయవంతము కావాలని కోరారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో శాస్త్రి ప్రసంగాన్ని కూడా టాస్ ప్రచురించింది. ఇండియా-రష్యా ల మధ్య అనేక అంశాలపై ఏకాభిప్రాయము వున్నదనీ, రెండుదేశాలు ఒకే ధోరణిలో కృషిచేస్తున్నాయనీ శాస్త్రి అన్నట్లు యీవార్తా సంస్థ ప్రచురించింది, రష్యా-ఇండియాకు గొప్ప స్నేహితుడని శాస్త్రి నొక్కివక్కాణించినట్లు యీ వార్తాసంస్థ ప్రకటించింది. అనేక క్లిష్ట సమయాల్లో రష్యామనకు అనేక విధాలుగా సహాయపడింది. ఈరెండు దేశాల మధ్య స్నేహభావము యావత్తు ప్రపంచానికి ముఖ్యమైంది అనిశాస్త్రిఅన్నారనిటాస్ తెలిపింది.

తన రష్యా యాత్ర ఫలించగలదని శాస్త్రి ఆశించారు.

సైడు కాలువలో 40 వేలు

ఆగ్రా, మే 12

ఇక్కడ ఒక మురికి నీటి కాలువలో రు. 31900 నోట్లు కట్టు ఒకటి కొట్టుకొనిపోతుండటాన్ని ఒక పిడబ్ల్యుడి ఇంజనీరు నిన్న ఉదయం చూచారు. ఆకట్టు వెంటనే పోలీసులు అందచేయటం జరిగింది. ఇది నాది అని ఇంతవరకూఎవరూ రాలేదు.

చతుర్థ ప్రణాళికకు 626కోట్లు రష్యా సహాయానికి అభ్యర్థన

మాస్కో, మే 12

భారత దేశ నాలుగో పంచవర్ష ప్రణాళికను అమలు చేయడానికి సోవియట్ ఆర్థిక సహాయ స్వరూపం ఎలా వుండాలోననే అంశంపై ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, భారతప్రతినిధి వర్గనాయకుడు శ్రీ అశోక్ మెహతా నిర్దిష్టమైన ప్రతిపాదనలను సమర్పించినట్లు తెలుస్తున్నది.

విదేశాలతో ఆర్థిక సంబంధాల ప్రభుత్వ కమిటి చైర్మన్ స్వచరోవ్‌కి ఈప్రతిపాదనలు సమర్పించారు.

శ్రీ అశోక్ మెహతా నిన్న విదేశవాణిజ్య శాఖ మంత్రి పాటో విశేష్‌ని కలసుకొని సోవియట్ మంత్రులతో - అధికారులతో తాము జరిపిన చర్చలు సంతృప్తికరంగా వున్నాయని అన్నారు.

నాలుగో పంచవర్ష ప్రణాళిక క్రింద రష్యా పాత్ర - పాత్రకులు కాని కార్యక్రమాలకు మొత్తం 626 కోట్ల రూపాయలను సహాయం చేయవలసిందని ప్రతిపాదనలు కోరినట్లు తెలుస్తున్నది.

భారతదేశం రష్యాకు తయారైన వస్తువులను సరఫరా చేస్తుందని, ఈ రకంగా వెనుకబడివున్న దేశాలు - అభివృద్ధి చెందిన దేశాల మధ్య విప్లవకరమైన సత్సంబంధాలు నెలకొంటాయని శ్రీ మెహతా సోవియట్ నాయకులకు చెప్పారు.

పాకిస్థాన్ వాడే తుపాకిగుండు

న్యూఢిల్లీ, మే 12

తూటాలు లేక ఆయుధాలపై ఉన్నట్లు తుపాకిగుండ్లపై అవి ఏదేశములో తయారుచేయబడినవో గుర్తులుండవని కావున పంజాబ్ ముఖ్యమంత్రి ఈమధ్య తమ రాష్ట్రసరిహద్దు ప్రాంతాల పర్యటించినప్పుడు అతనిపై పాక్ సైనికులు జరిపిన కాల్పుల్లో వాడి తుపాకిగుండ్లు అమెరికా సరఫరాచేసినవేకావో చెప్పడంకష్టమేనని నిన్న రాజ్యసభలో విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపారు.

యథాపూర్వస్థితిని నెలకొల్పటానికి పాకిస్తాన్ వైముఖ్యం

కరాచీలోని బ్రిటిష్ హైకమీషనర్‌కు ఈ విషయం స్పష్టం చేయబడినటుల వార్త

కరాచీ, మే 12

భారతదేశం కచ్ యొక్క రాన్ ప్రాంతంలో తనసైన్యాన్ని కేంద్రీకరిస్తున్నదని పశ్చిమ, తూర్పుపాకిస్తాన్ సరిహద్దులందు సైన్యాన్ని మోహరించుతున్నదని బ్రిటిష్ ప్రభుత్వానికి పాకిస్తాన్ తెలిపినటుల రావల్పిండి నుండి సమాచారమందింది.

రావల్పిండిలో బ్రిటిష్ హైకమీషనర్‌కు పాక్ అధికారులు ఈ విషయాన్ని తెలిపారట. కరాచీనుండి వెళ్ళిన మోరిస్ సోమవారంరాత్రి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌ను కలిశాడు. తర్వాత పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టోను విదేశాంగ కార్యదర్శి అజీజ్ అహ్మద్‌ను కలిశాడు. అప్పుడు పాకిస్తాన్ నాయకులు తమకు చెందాల్సిన రాన్ ఆఫ్ కచ్‌లోని 85 వందల చదరపు మైళ్ళను స్వంతము చేసుకొనడానికి భారత ప్రభుత్వం ఈ సరిహద్దుకు అదనముగా సైనికబలాలను పంపుతున్నదని సూచించారట. తూర్పు పాకిస్తాన్ సరిహద్దులందు గూడా పరిస్థితి ఇదే విధముగా ఉన్నదని వీరుచెప్పారట. పాకిస్తాన్ యథాపూర్వస్థితిని ఏర్పరచుటకు గూడా సుముఖంగాలేదని సర్ మోరిసుకు తెలుపబడింది. యథాపూర్వస్థితిని నెలకొల్పడమంటే చాద్ జెట్ లోని పోలీసుచౌకీని తిరిగి భారత్‌కు ఇవ్వడమేనని ఈ విధంగా ఆ ప్రాంతం నుండి పూర్తిగా పాక్ బలాలను ఉపసంహరించవలసి వస్తుందని పాక్ నాయకులు వాదిస్తున్నారు. వివాదగ్రస్త ప్రాంతం నుండి ఇండియా-పాకిస్తాన్‌లు రెండూ తమ సైనిక, సివిల్ బలాల ఉపసంహరించుకోవాలని పాక్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

అంధ్రలో రెండో పంట పుష్కలముగా వుంది

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

కోయంబత్తూరు, మే 12

కేంద్రానికి ఆంధ్ర రాష్ట్రం సరఫరా చేస్తానన్న బియ్యంకోటా రెండవ పంట పూర్తయ్యేవాటికి ఇవ్వటము పూర్తి చేస్తుందని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు.

రాష్ట్రంలో పంటబాగా పండిందని, రెండవపంట కూడా బహుశా పండుముగా వుందని ముఖ్యమంత్రి అన్నారు.

కేంద్రానికి ఇవ్వాల్సిన కోటాలో సగం అప్పుడే ఇవ్వటము జరిగిందని చెప్పారు.

మాస్కోలో తెలుగు పండుగ

మాస్కో, మే 12

మాస్కోలో తెలుగు పండుగ ఈ నెల 15 తేదీ శనివారం జరుగుతుంది. ఈ పండుగ సందర్భంగా ఆంధ్ర సంప్రదాయ నృత్యాలు, సంగీతం, నాటకాలు ప్రదర్శించబడతాయి. ఈ పండుగ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు దినోత్సవ సందర్భంగా జరుపబడుతుంది. ఈ పండుగకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు హాజరవుతారు.

బ్రిటిష్ దౌత్య కార్యాలయోద్యోగి కోయంబత్తూర్ రాక

కోయంబత్తూర్, మే 12

ప్రస్తుతం కోయంబత్తూర్ జైలులో ఉంచబడిన బ్రిటిష్ జర్నలిస్టు రెస్టునిర్బంధానికి సంబంధించి ఢిల్లీలోని బ్రిటిష్ హైకమిషనర్ కునివేదిక సమర్పించేందుకు మద్రాస్ నుండి ఇక్కడకు వచ్చిన బ్రిటిష్ హైకమిషన్ కార్యాలయ ఉద్యోగి శ్రీ ఆర్.యన్. కమ్మింగ్స్ జైలులోఉన్న జర్నలిస్టునుకలిసి గంటసేపు మాట్లాడాడు.

'ఆక్రమంగా' షేక్ అబ్దుల్లాతో ఇంటర్వ్యూ చేసిన ఈ జర్నలిస్టు ఏ పరిస్థితులలో అరెస్టు చేయబడింది మొదలగు వివరాలు ఈ అధికారి చర్చించినట్లు తెలుస్తున్నది.

చంద్రగ్రహాన్ని చేరుతున్న రష్యన్ ఉపగ్రహం

మాస్కో, మే 12

చంద్రమండలములోకి రష్యా ప్రయోగించిన ఉపగ్రహం లూనా-5 చంద్రుణ్ణి సుఖంగా చేరడానికి రష్యన్ శాస్త్రవేత్తలు నేడుఆఖరి సన్నాహాలు చేశారు.

భారత కాలమానము ప్రకారము రాత్రి 12-45 గంటలకు యీ ఉపగ్రహము చంద్రగ్రహాన్ని చేరవలసి వున్నది. ఈఉపగ్రహములో మనుష్యులేరు. ఈప్రయోగము విజయవంతమైతే రష్యా మానవుణ్ణి చంద్రగ్రహము వద్దకు చేరుస్తుంది.

అమెరికాకన్నా రష్యా రోదసీ పోటీలో ముందుకు సాగుతున్నది.

లూనా-5 భూమికి చెలి విజన్ చిత్రాలను పంపుతుంది. చంద్రుణ్ణి చేరగానే యీపని చేసేది లేనిదీ యిప్పుడే తెలియదు.

గత మార్చిలో రష్యన్ రోదసీయాత్రికుడు అలెక్సీ లియోనావ్ రోదసీ నౌకనుంచి 10నిమిషాలు దిగిన నాటికన్నా విజయిన విశేషాలతోసంరష్యన్‌లు నిరీక్షిస్తున్నారు

ఈఉపగ్రహము ప్రయోగము విజయవంతమైతే చంద్రమండలము ఉపరితలాలలోమానవుడుసురక్షితంగా దిగడానికి వీలున్నదా లేదా అనే ప్రశ్న పరిష్కార మవుతుంది.

లూనా-5 కొత్తరకపుపద్ధతులలో దిగగలదని రష్యన్‌లు సూచించారు.

ఈప్రయోగము విజయవంతమైతే అనేక చిక్కుయిన శాస్త్రీయ పరికరాలు గలిగి 32525 పౌన్‌ల బరువుగల యీఉపగ్రహము చంద్రమండలాన్ని గురించి భూమికి లోతైన సమాచారాన్ని అందచేస్తుంది.

మానవుడు చంద్రమండలముపై ఎప్పుడు దిగగలిగేది చెప్పడానికి రష్యన్ శాస్త్రవేత్తలతోసహా ప్రపంచ శాస్త్రవేత్తలంతా సిద్ధపడుతున్నారు.

197 నాటికి యీప్రయత్నము జరగగలదని మాత్రము చాలామంది అంటున్నారు. రష్యా ప్రయోగించిన లూనా-5 ఉపగ్రహమువల్ల అంతకాలము పట్టకపోవచ్చు.

హిరోషిమా, మే 12

ప్రముఖ అణుశాస్త్రజ్ఞుడు డాక్టర్ శ్రీ పి. అవి దా నిన్న ఎర్రాపురంలో భారత అణుశక్తి చట్టానికి తగ్గట్టు తగిన చర్యలు తీసుకోవలసి వస్తుందని తెలిపారు.

శ్రీ నందా రాజీనామా: సదాచార సమితి ఆమోదం

న్యూఢిల్లీ, మే 12

సదాచార్ సమితి అధ్యక్షుపదవికి శ్రీ జి. ఎల్. నందా ఇచ్చిన రాజీనామాను సంయుక్త సదాచార్ సమితి కార్యాచరణ కమిటీ ఆమోదించింది.

సమితి ఉపాధ్యక్షుపదవికి శ్రీ ఆర్. కె షా ఇచ్చిన రాజీనామా కూడా కమిటీ ఆమోదించింది.

శ్రీ నందా రాజీనామాను ఆమోదిస్తూ ఆయన రాజీనామాపట్ల కమిటి తీవ్ర విచారాన్ని వ్యక్తపరిచింది సమితిని స్థాపించి దేశంలో సదాచారాన్ని పెంపొందించడానికి ఎంతో కృషిచేసిన శ్రీ నందా సేవను అభినందిస్తూ కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది.

ఈ సందర్భంలో సమితి సంయుక్త ప్రధాన కార్యదర్శి శ్రీ లాంనాథ్ సేఠ్ ఒక ప్రకటనచేస్తూ శ్రీ నందా రాజీనామా సమితి కార్యకర్తలను విచారంలో ముంచివేసిందని, అయినా శ్రీ నందా దేశీయాంగశాఖ మంత్రిత్వ బాధ్యతలను నిర్వహిస్తూ సమితి అధ్యక్షుడుగాకూడా తన బంధనతలను నెరవేర్చడంలో తలఎత్తే వివాదాలను దూరంచేయడానికి రాజీనామా చేశారని అన్నారు. అన్ని రాష్ట్రాల్లో సమితిశాఖలను నెలకొల్పిన తరువాత శ్రీ నందా రాజీనామా చేయడం సమంజసంగానేవుందని, వారు ఇకముందుకూడా సమితికి బలాన్ని చేకూరుస్తారని శ్రీ సేఠ్ ఆశించారు.

.....

"తాతా - బిర్లాలపట్ల పాషిక వైఖరిలేదు"

శ్రీ సంజీవయ్య స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 12

తాతా, బిర్లాలు కార్మికశాసనాలు ధిక్కరించినా ప్రభుత్వం పట్టించుకోవడములేదన్న కమ్యూనిస్టు సభ్యుడు అహమ్మద్ ఇలియాస్ ఆరోపణను నిన్న లోకసభలో కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య తిరస్కరించారు.

ఇటీవలే బీహార్ ప్రభుత్వం రక్షణ నిబంధనలను పుపయోగించి, జెమ్ షెడ్పూరులో లాకౌట్ చేసిన తాతా కంపెనీ ఫ్యాక్టరీని తెరిపించిందని శ్రీ సంజీవయ్య అన్నారు.

మహమ్మదు ఇలియాస్ ఆరోపణల పట్ల కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి. సి. శుక్లా అభిశేషణ తెలియచేయగా స్పీకరు ఇలాంటి ఆరోపణలు చేయడం ఉచితం కాదన్నారు.

జెమ్ షెడ్పూరులోని తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీలో బర్తరపుచేయబడిన 4 వందల మంది కార్మికుల సమస్యను మధ్యవర్తి తీర్పునకు పంపడము ఉచితంకాదని బీహారు ప్రభుత్వము భావించి, 266 మందిని తిరిగి పనుల్లో చేర్చుకొనేట్లు చేసిందని అంతకుపూర్వం కార్మికశాఖ ఉపమంత్రి శ్రీఆర్. కె మాలవీయ అసలు ప్రశ్నకు సమాధానమిచ్చారు.

××

పంచాయత్‌రాజ్ పరిశీలన బృందం నిజామాబాద్ పర్యటన

(గోలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాద్, మే 12

ఈ మధ్య నిజామాబాదు జిల్లాలో పంచాయత్‌రాజ్ పాలన పరిశీలించుటకు ఇన్‌స్టిట్యూటు ఆఫ్ పంచాయత్‌రాజ్ (ఇండియా) డైరెక్టర్ శ్రీ రఘువీర్ షాహే, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ ఆనంద్ ఇక్కడికి వచ్చారు. ఇక్కడినుంచి జిల్లా పంచాయత్ అధికారి శ్రీ వెంకటపతి రాజుతో సహా ఆర్మూరు పంచాయత్ సమితిలో ఉన్న అర్గుల్ గ్రామమును సందర్శించారు. ఈ గ్రామంలో పంచాయత్ ద్వారా జరిగిన అభివృద్ధిపనుల పట్ల సంతృప్తి ప్రకటించారు. హరిజనవాడలో జూనుసందర్శించారు. గ్రామంలో నిర్మించిన మురికి కాలువలు బాగుగా మరమ్మతు జరిగినవనీ ఆయన పేర్కొన్నారు. ఇక్కడినుంచి ఆర్మూరు వెళ్ళి సమితిలో ఉన్న విస్తీర్ణ అధికారులతో పంచాయత్‌లో జరుగుచున్న అభివృద్ధి పట్ల చర్చలు జరిపినారు.

... —

అఖిలభారత సంస్థ కార్యాలయం ఉత్తరాదినే ఉండాలా?

న్యూఢిల్లీ, మే 12

అఖిలభారతసంస్థగా పరిగణించవలసిన ఏసంస్థ కార్యాలయము ఉత్తరాదినే ఉండవలసిన అవసరంలేదని అహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో అన్నారు. మద్రాసులోవున్న అహార కార్పొరేషన్ కార్యాలయానికి ఎప్పటికి అఖిలభారతస్థాయి రాగలదని శ్రీ యస్పా ల్ ప్రశ్నించగా శ్రీ సుబ్రహ్మణ్యం పైసమాధానమిచ్చారు.

ఈ కార్పొరేషన్ అఖిలభారతసంస్థ అనీ, దానికార్యాలయం మద్రాసులో వున్నదని మంత్రి అన్నారు.

చాంద్ర విశ్వావసు సం॥
వైశాఖ శుద్ధ త్రయోదశి సా4-52
చిత్ర రా 7-43
రా వ 1-30 మొ; 3.9 వరకు
నృసింహజయంతి
[శాలివాహనశకము 23-2-1887]
గురువారము
13-5-1965

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
13-5-1965
గురువారము

భారత-సోవియట్ సంబంధాలు

—•—

మన ప్రధానమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి రష్యా పర్యటన నిన్న ప్రారంభమైనది. ఒక వారమురోజులపాటు శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి సోవియట్ యూనియన్‌లో పర్యటించగలరు; యీ వారమురోజులలో నాలుగురోజులపాటు మాస్కోలో గడిపినతరువాత భారత ప్రధానమంత్రి రష్యాపర్యటనలోని రెండవభాగము ప్రారంభము కాగలదు. నాలుగురోజులపాటు మాస్కోలో సోవియట్ నాయకులతో సంప్రదింపులు జరిపిన తరువాత ప్రధానమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి కీవ్, లెనిన్‌గ్రాడ్, తాష్కెంట్ పట్టణాలను సందర్శించగలరు. వారమురోజుల పర్యటనలో నాలుగురోజులు మాస్కోసంప్రదింపులకొరకే కేటాయించబడిన విషయాన్ని గమనించినప్పుడు శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి సోవియట్ పర్యటన యెంత ప్రాముఖ్యము వహించుచున్నదో స్పష్టముకాగలదు. సోవియటు రష్యా - భారతదేశము రెండింటికి ప్రస్తుతము మాస్కోలో జరుగుచున్న సంప్రదింపులు చాల ప్రధానమైనవి; మన రెండుదేశాల భవిష్యత్సంబంధాల దృష్ట్యా శ్రీ శాస్త్రి మాస్కోలో జరుపుచున్న సంప్రదింపులు అత్యంత కీలకమైనవని అభిజ్ఞులు వెల్లడించుచున్న అభిప్రాయాలలో అతిశయోక్తి యెంతమాత్రము లేదు.

స్వర్గీయజవహర్‌లాల్ నెహ్రూ రాజకీయ వారసుడుగా ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి మొట్టమొదటిసారి మాస్కోలో అడుగుపెట్టినారు. ప్రధానమంత్రి పదవిని స్వీకరించిన తరువాత శ్రీ శాస్త్రి జరిపిన విదేశీపర్యటన లన్నింటిలోను ప్రస్తుతపు రష్యాపర్యటన క్లిష్టమైనదని, గురుతరమైనదని, స్నేహాస్పదమైనదని చెప్పకతప్పదు. మనదేశములో శ్రీ శాస్త్రి ప్రధానమంత్రి పదవిని స్వీకరించినతరువాత మూడు నెలలకే రష్యా నాయకత్వములోగూడా మార్పువచ్చినది. అందువలన మన రెండుదేశాలలోని కొత్తనాయకులు సంప్రదింపులు, సంభాషణలద్వారా పరస్పరము ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకొనడానికి ఆసక్తిచూపడము సహజమే. శ్రీ శాస్త్రి పర్యటనకు, మాస్కోలో సోవియటు నాయకులతో శ్రీ శాస్త్రి జరుపుచున్న సంప్రదింపులకు రష్యాలో అత్యధికమైన ప్రాధాన్యము లభించుచున్నదనిప్రతికార్తలు తెలుపుచున్నవి. మన రెండుదేశాల మధ్య ఏర్పడిన స్నేహము పటిష్ఠమైనదని, చెక్కుచెదరదని మాస్కో రేడియో వ్యాఖ్యానించినది. రష్యా స్నేహముల్లో యిటువంటి అభిప్రాయాలే మన దేశములోగూడా ప్రకటితమగుచున్నవి. పరీక్షాసమయములో, కష్టకాలములో మనకు అండగా నిలచిన మిత్రదేశము రష్యాఅని ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి స్వయముగా మొన్న పార్లమెంటులో ప్రకటించినారు.

భారతదేశం రష్యాలమధ్య సుస్థిరమైన, ఫలప్రదమైనస్నేహానికి దృఢమైన పునాదులనువేసి అంతర్జాతీయ రంగములో శాంతికి, సహజీవనానికి అన్నివిధాలా అవకాశమున్నదని చాటిచెప్పిన మహనీయుడు మన ప్రియతమనాయకుడు జవహర్‌లాల్ నెహ్రూ; నెహ్రూ విధానాలు రష్యాప్రజల అభిమానాన్ని అపరిమితంగా సంపాదించినవి. ఇకముందుగూడా భారతదేశము శ్రీ నెహ్రూ విధానాలనే అనుసరాలాపాటించగలదను హామీని సోవియటు నాయకులు శ్రీ శాస్త్రినుండి కోరగలరు. భారతదేశానికి నెహ్రూ విధానాలుతప్ప శరణ్యము లేదు; అందువలన మన దేశము నెహ్రూ విధానాలనే అనుసరించగలదనుటలో యెంతమాత్రము సందేహములేదు. అయితే ప్రస్తుతము అధికారములోనున్న సోవియటు నాయకులు మాజీ ప్రధానమంత్రి మిస్టర్ కృశ్చేవ్ మనదేశము పట్ల అనుసరించిన స్నేహపూర్వక విధానాలను యథాతథముగా అమలు జరుగగలరని మనకు హామీ లభించవలసియుండును. మనదేశానికి సంబంధించినంతవరకు మిస్టర్ కృశ్చేవ్ సరళి ప్రస్తుత సోవియటు నాయకులలో కనుపించుటలేదు; యిదికొంత ఆందోళనకరమైనది. శ్రీ శాస్త్రి సంప్రదింపుల ఫలితముగా మన రెండు దేశాలమధ్య స్నేహము మరింత పటిష్ఠము కాగలదని, దుష్టశక్తులను ఖండించడములో సోవియటు నాయకులు వెనుకముందు లాడరని ఆశించుచున్నాము.

.....

అందమైన ముద్రణకై 157 పుస్తకాలకు ప్రభుత్వ బహుమానాలు

న్యూఢిల్లీ, మే 12

పుస్తకాలను అందంగా ముద్రించి మంచి డిజైన్‌లతో ప్రచురించినందుకు భారత ప్రభుత్వం ఇచ్చిన బహుమానాలను నిన్న ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ పంచిపెట్టారు. ఈ బహుమాన వితరణ ఉత్సవం నిన్న విజ్ఞాన భవన్‌లో జరిగింది.

ఈ ఉత్సవానికి కేంద్ర రేడియో సమాచార మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షత వహించారు.

24 విభాగాలలో 350 ప్రచురణకర్తలు ప్రవేశపెట్టిన 10 వేల పుస్తకాలలో 157 పుస్తకాలకు బహుమతులు లభించాయి.

ఈ బహుమానాలు 1955 నుండి రేడియో సమాచార కేంద్రము ప్రత్యేకశాఖవారు ప్రతిపేటా ఇస్తున్నారు.

—....

విస్తరణాధికార్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సంఘం

హైదరాబాద్, మే 12

జిల్లా విస్తరణాధికార్లు (పంచాయతీలు), ఎగ్జిక్యూటివు ఆఫీసర్లు, మంత్రివర్గ సిబ్బందితో ఒక సంఘము ఏర్పడింది. దానికి ఇబ్రాహింపట్నము విస్తరణాధికారి శ్రీరామమూర్తిఅధ్యక్షుడుగా ఎన్నికైనారు. జిల్లా పంచాయతీ ఆఫీసు యుడిసి. శ్రీ నాగభీలయ్య ఉపాధ్యక్షుడుగానూ; శాంపూరు విస్తరణాధికారి శ్రీ వెంకటరెడ్డి కార్యదర్శిగానూ, అల్వాల్ ఎగ్జిక్యూటివు ఆఫీసర్ శ్రీ రాజ్‌కుమార్ సంయుక్త కార్యదర్శిగానూ, శ్రీ సత్యనారాయణ కోశాధికారిగానూ ఎన్నికైనారు. అరుగురు సభ్యులతో కార్యవర్గం ఏర్పడింది. వేతనాల సంఘానికి వీరు తమ కోర్కెలు తెలియచేస్తారు.

భారత పాకిస్తాన్ సరిహద్దు కాపలా

పరిష్కారం చేయటానికి రక్షణమంత్రి హామీ

న్యూఢిల్లీ, మే 12

నేపాల్ రిజర్వు పోలీసు, సరిహద్దును రక్షించే రాష్ట్ర పోలీసులు చేసేపని సులువుగా సమన్వయం చేసే విషయమయి ఒక ఏర్పాటు చేయాలని లోకసభలో రక్షణమంత్రి శ్రీ చవాన్ నిన్న అన్నారు.

పశ్చిమ సరిహద్దులో పాకిస్తాన్ అతిక్రమణలను గురించి తీర్మానంపై చర్చ మధ్యలో శ్రీ చవాన్ జోక్యంకలుగజేసుకొంటూ రాష్ట్ర పోలీసులు సరిహద్దును కాపలా కాయటానికి సరిపోరని అందుచేతనే ఇలాంటి సమస్యయు అవసరమని అన్నారు.

సరిహద్దులను కాపలాకాసే బాధ్యత మొదట సైనికులకు ఇవ్వకూడదని వున్నా, సైనికులకే కాపలా పని అప్పచెప్పి, పరిస్థితులు ముదిరినపుడు వెంటనే ఆటోమెటిక్‌గా పని జరిగే విధానం గురించి ఆలోచించాలని అన్నారు.

రాజస్థాన్ సరిహద్దు కాపలాకు ఒంటెలదళాన్ని ఇంకా బలపర్చాలనే ప్రతిపక్షసభ్యుని సూచనను ఆలోచిస్తామని చెప్పారు.

——

కేరళ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిపట్ల కేంద్రం శ్రద్ధ: భగత్ వివరణ

న్యూఢిల్లీ, మే 12

కేరళ ఆర్థిక స్థితిని పెంపొందించాలని ప్రభుత్వం చాలా ఆసక్తిని కలిగియున్నట్టు ప్రణాళికామంత్రి శ్రీ భగత్ నిన్న లోకసభలో తెలియజేశారు.

1965-66 కేరళ రాష్ట్రపు పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, రాష్ట్ర చతుర్థ పంచవర్ష ప్రణాళిక పటిష్ఠంగాను సమంజసంగాను రూపొందించేందుకు సర్వప్రయత్నాలు జరుగగలవని ఆయన వివరించారు.

....—

కార్మికుల కోసం రెండుక్రొత్తట్రిబ్యునళ్లు

రాజ్యసభలో కార్మిక మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 12

కార్మిక సమస్యల పరిష్కారానికి పూర్తి కాలం పనిచేసే రెండు ట్రిబ్యునళ్ళను నియమించాలని పారిశ్రామిక సంబంధాల వ్యవస్థను బలపర్చటానికి కూడా ఆలోచన జరుగుతుందని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి సంజీవయ్య రాజ్య సభలో నిన్న వెల్లడించారు.

శ్రీ కుమారన్ అడిగిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఈ రెండు ట్రిబ్యునళ్ళు కలకత్తాలో, బరేలీ పూరులో ఏర్పాటు చేయబడతాయని మార్చి 31 నాటికి ఇంకా పెండింగులో వున్న 319 కేసులను విచారిస్తాయనిచెప్పారు.

అన్ని వేతనాల సంఘాల అధ్యక్షులను ట్రిబ్యునళ్లుగా వ్యవహరించాలని కూడా ఉద్దేశిస్తున్నట్లు మంత్రి తెలియచేశారు.

——....

ఉక్కు తయారీలో సాంకేతిక నిపుణత్వం

నాలుగవ ప్రణాళిక ఆఖరుకు స్వయంపోషక మవుతాయని శ్రీ సంజీవరెడ్డి

న్యూఢిల్లీ, మే 12

ఉక్కు తయారీలో సాంకేతిక నిపుణత్వం విషయంలో భారత దేశము నెమ్మదిగా అభివృద్ధి సాధిస్తూందని, నాల్గవ ప్రణాళిక ఆఖరు నాటికి మన కాళ్ళ మీద మనమే నిలబడగలమని ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీసంజీవ రెడ్డి నిన్న లోకసభలో ఉద్ఘాటించారు.

ఈ సమస్యపై అర్ధగంటసేపు జరిగిన చర్చకు శ్రీ రెడ్డి జవాబిస్తూ బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణ విషయంలో సోవియట్ యూనియన్, భారత దేశాల మధ్య జరిగిన ఒడంబడికలో భారతీయ నిపుణులకు తగిన స్థానం ఇవ్వబడలేదనే వాదననుఆయన ఖండించారు.

.....

పాక్ విమానాలచే భారత వాయుపరిధి అతిక్రమణ

పాకిస్తాన్ ప్రభుత్వానికి భారత దేశం నిరసన

న్యూఢిల్లీ, మే 12

ఏప్రిల్ 27, 29 తేదీల్లో పాక్ విమానాలు భారత సీమాతిక్రమణ దేనందుకు భారత ప్రభుత్వం నిరసన తెలియచెస్తూ మళ్ళీ అలాటి జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత ప్రభుత్వం ఒక నిరసన లేఖను ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనరు కార్యాలయానికి అందచేసింది.

కేంద్రంలో 35 లక్షల టన్నుల తింపి గింజల నిల్వలు

1966 జూన్ నాటికి ఏర్పాటు చేయాలని ఆహారమంత్రి

న్యూఢిల్లీ, మే12

జూన్ 1966 నాటికి దేశములో 25 లక్షల టన్నుల గోధుమ, పదిలక్షల టన్నుల బియ్యం నిల్వలను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం ఒక ఆలోచన చేసిందని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న లోక సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియచేశారు.

ఈ నిల్వలు ఏర్పాటు చేయటానికి అమెరికా నుంచి వచ్చే దిగుమతులపై ఆధారపడబోతున్నదా అని ప్రశ్నించగా కొంతవరకు దిగుమతులపై ఆధారపడాల్సివస్తుందని జవాబు యిచ్చారు.

కేంద్ర నిల్వల కోసం రాష్ట్రాలు కొని సరఫరా చేయాలన్న సూచనను రాష్ట్రాలు అంగీకరించలేదని అసలు ప్రశ్నకుజవాబుగా ఉపమంత్రి తెలియచేశారు.

....—

అమెరికా సైనికులు-గెరిల్లాల ముష్టియుద్ధం

సాంగ్‌బీ ప్రాంతంలో సంకుల సమరం

సైగాన్, మే 12

మొత్తం దక్షిణ వియత్నాం యుద్ధంలో అత్యంత సాహసోపేతమైన దాడులలో ఒకటిగా ఎంచబడుతున్న సాంగ్‌బీపై దాడిలో అమెరికా సైనికులు కమ్యూనిస్టు వియత్‌కాంగ్ గెరిల్లాలు ముష్టియుద్ధానికి తలపడ్డాయి.

సాంగ్‌బీ చుట్టూ గెరిల్లాలను తుడిచిపెట్టడంలో ప్రస్తుతము దక్షిణ వియత్నాం దళాలు నిమగ్నమైవున్నాయి. పట్టణం మీద, విమానాశ్రయముమీద ప్రభుత్వ దళాలు తిరిగి అధికారాన్ని చేపట్టగలిగాయని తెలుస్తూంది.

——

శాంతియుత సహజీవనం, అలీనత

ఇది వినా వేరే మార్గము లేదని భారత-నేపాల్ దేశాల అభిప్రాయం

న్యూఢిల్లీ, మే 12

అలీన విధానం శాంతియుత సహజీవన సిద్ధాంతాలు వినా వేరే మార్గం ఏమీ లేవనే భారత ప్రభుత్వ అభిప్రాయంతో నేపాల్ ప్రభుత్వం ఏకీభవించిందని భారత ప్రధాని శాస్త్రి నిన్న లోక సభలో తెలియచేశారు.

ఇటీవల ప్రధాని నేపాల్ పర్యటన వలు లోక సభలో ఒక ప్రకటనచేస్తూ భారత-నేపాల్ సంబంధాలు చాలా బాగున్నాయని, ఆరోగ్యకరముగా వున్నాయని, రెండు దేశాల మధ్య అంతముఖ మైన సమస్య లేమి లేవని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

—....

ప్రయోగానికి సిద్ధంగా ఫ్రాన్సు అణుశక్తి

ప్యారిస్ వారాపత్రిక కథనం

ప్యారిస్, మే 12

గత కొన్ని మాసాలుగా ఫ్రాన్సు అధ్యక్షుడు డిగాల్ ఉత్తరువుపై ఏళక్రిపువైనా నిర్జీవచటానికి ఫ్రెంచి అణుబాంబులు సంసిద్ధంగా ఉంచబడినాయని 'ప్యారిస్ మాచ్' వారపత్రిక నిన్న ప్రకటించింది.

పది సంవత్సరాల త్యాగాన ఇప్పటికి ఫ్రాన్సు అణుశక్తియుత రాజ్యము కావాలనే కల నిజమైందని, పారిస్ దగ్గిర టావన్నిపద్దఉన్న ఈఅణుశక్తి కేంద్ర కార్యాలయంలో ఆరుగురు వ్యక్తులు ఐదునిమిషాలలో ఫ్రాన్సు అణుశక్తి యావత్తునూ ఉపయోగించగలరని, ఇది జరుగుటకై ఫ్రాన్సుఅధ్యక్షుడు ఉత్తరువు ఇవ్వాల్సిఉంటుందని ఆయన రెండు విభిన్నమైన సంకేత వార్తలు ఫ్రెంచి విమానదళాధికారికి ఒకటి, అతని డిప్యూటీకి ఒకటి పంపుతారని, ఈరెండు వార్తలను జతపరచినప్పుడే ఫ్రాన్సు అణుశక్తి ఉపయోగింపబడుతుందని ఈ వారపత్రికలో తెలుపబడింది.

.....

హిందీ వేసవి తరగతులు

హైదరాబాదు, మే 12

దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి ప్రాథమిక, మధ్యమ, రాష్ట్ర భాషా తరగతులు హిందీ ప్రచార సభ ఆవరణములో ఏర్పాటు అయినవి. ఉదయం 7-30 గం॥ నుండి 10-30 వరకు తరగతులు నడుచును. సాయంత్రం 5-30 నుండి 7-30 వరకు తరగతులు నడచును.



అతివేగంగా ప్రయాణించే శకటాలవల్ల ఉత్పన్నమయ్యే ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికై లండన్ వీధులలో ఏర్పాట్లు చేయబడుతున్నాయి. యిది ప్రగేట్ వెస్టు రోడ్డు దృశ్యం.

'రష్యాకు మనదేశ ప్రజల శుభాకాంక్షలను తీసుకెళ్ళుతున్నాను'

పాలం విమానాశ్రయంలో ఇచ్చిన వీడ్కోలులో ప్రధాని శ్రీశాస్త్రి అభిభాషణ

న్యూఢిల్లీ మే 12

ప్రధానమంత్రి శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి నేడు భారత వాణిజ్య విమానయానసంస్థకు చెందిన విమానంలో రష్యాలో 8 రోజుల అధికార పర్యటన నిమిత్తం మాస్కోకు బయలుదేరి వెళ్ళారు.

ఇక్కడినుండి బయలుదేరేముందు శ్రీశాస్త్రి పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ప్రపంచశాంతి సామరస్యానికి రష్యా-ఇండియాల స్నేహం అతిముఖ్యమైనదని చెప్పారు. శ్రీశాస్త్రి వీడ్కోలు ఇవ్వడానికి పాలం విమానాశ్రయంలో అధిక సంఖ్యలో ప్రముఖులు పాల్గొన్నారు. వీరితో శ్రీ జి.యల్. నందా, శ్రీ టి. టి. కృష్ణమాచారి, శ్రీ బి. చవన్ ఇంకా ఇతర క్యాబినెట్ మంత్రులు, పార్లమెంటు సభ్యులు, అధికారులు, అనధికారులు వచ్చారు.

శ్రీశాస్త్రితోపాటు వారి సతీమణి శ్రీమతి లలితాశాస్త్రి, విదేశవ్యవహారాలమంత్రి శ్రీస్వర్ణసింగ్ ఇంకా ఇతర అధికార ప్రతినిధివర్గం కూడా వెళ్ళారు.

వెళ్ళేముందు ప్రధానిశాస్త్రి ప్రసంగిస్తూ మహత్తర దేశమైన సోవియట్ యూనియన్‌కు మనదేశ ప్రజలసుహృద్భావ సందేశాన్ని తీసుకెళ్ళుతున్నాను. భారత్-రష్యాలు సన్నిహితమైన మిత్రులు. ప్రపంచ సమస్యలపై ఈ ఉభయదేశాలకు చాలావరకు ఏకాభిప్రాయం వుంది. ఉభయదేశాలుశాంతికి అంతర్జాతీయ సద్భావనానికి కృషిచేస్తూ సహజీవనంపట్ల దృఢమైన విశ్వాసంతో వున్నాయి. రష్యా-భారతల స్నేహం కాలపరీక్షకు చెక్కుచెదరకుండా వుంది. భారతదేశంయొక్క అనేకసమస్యలపై రష్యా అంతర్జాతీయ స్థాయిలో సహాయంచేస్తూ వచ్చింది. ఈస్నేహబాంధవ్యాలు ఇలాగే కొనసాగి ప్రపంచశాంతి సుహృద్భావాన్ని వృద్ధిచేయడానికి రెండు దేశాలు నిరంతరము కృషిసేయగలవని శ్రీశాస్త్రి ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. —....

హిందీ ఫిలింలో సింహళభాష అవహేళన

న్యూఢిల్లీ, మే 12

"గిత్ గాయా పత్థరోనే" అనే హిందీచిత్రంలో సింహళభాషను హేళనచేసినఅంశాలుఉన్నాయా అనే ప్రశ్నను తామ తప్పక పరిశీలిస్తామని శ్రీ ఎ. జి. వాజ్‌పేయికి హామీఇస్తూ నేడు రాజ్యసభలో కేంద్రరేడియో--సమాచార మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి ఒక ప్రకటనచేశారు.

ఆపై చిత్రాన్ని పదర్శనయోగ్యమైందని సెన్సార్ బోర్డు సర్టిఫై చేసేముందు ఆచిత్రంలోని ఆ అంశాలన్నిటిని ఎందుకు పరిశీలించలేదు? మన దేశంతో సహా సంబంధాలున్న దేశాలను హేళనచేసేఅంశాలుఏచిత్రంలోనువుండకుండా ప్రభుత్వం చర్యలుతీసుకొంటుందా అని శ్రీ వాజ్‌పేయి ప్రశ్నించారు.

సెన్సార్ బోర్డువారు ఆచిత్రాన్ని చూసిన తర్వాతనే ప్యాస్‌చేశారు. తాను మాత్రం ఆచిత్రాన్ని చూడలేదని, ప్రస్తుతం ఆచిత్రాన్ని తాను చూసి ఎలాటి చర్య తీసుకోవాలో తాను తప్పక నిర్ణయిస్తానని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు. సెన్సార్ బోర్డుకు ప్రభుత్వం చిత్రాల పరిశీలనకు నిర్దుష్టమైన అదేశాలను ఇచ్చివుందని కూడా ఆమె అన్నారు.

భారత్ మీదుగా పాక్ సైనిక విమానాలు

వెళ్ళడాన్ని నిలిపివేసినట్లు రక్షణ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 12

భారత దేశం మీదుగా పాకిస్తాను సైనిక విమానాలు ఎగురటాన్ని ఇటీవల నిలిపివేయటం జరిగిందని రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ నిన్న లోకసభలో చెల్లడించారు.

పశ్చిమ, తూర్పు పాకిస్తాన్ల మధ్య సైనిక రవాణా భారత దేశం మీదుగా ఎగిరే విమానాలలో జరుగుతుందనే విషయము పలు దృష్టిని ఆకర్షించే తీర్మానానికి జవాబుగా మంత్రి పై విషయాన్ని తెలియచేశారు.

——

వేతనాల సంఘంలో వైద్యసిబ్బందిసంఘానికి ప్రాతినిధ్యం

ప్రభుత్వ వైఖరిపట్ల అధిక్షేపణ

హైదరాబాద్, మే 12

వేతనాల సంఘంలో వైద్యసిబ్బంది సంఘానికి ప్రాతినిధ్యం యివ్వనందుకు ప్రభుత్వ వైఖరిని హైదరాబాద్ శాఖ వైద్యసిబ్బంది సంఘం విమర్శించింది. రెండు రోజులు జరిగిన యీసభ నిన్నటితో ముగిసింది.

బాధపడుతున్న స్వల్ప జీతగాళ్ళకు తగిన సదుపాయం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తన ఆర్థిక విధానాన్ని రూపొందించుకోవాలని వీరు అన్నారు.

మునిసిపల్ సరిహద్దులకు బయటవున్న వైద్యసిబ్బందికి తరుపుభత్యాన్ని ఇప్పించాలనీ, సిటీ కంపెన్సేటరీ అలవెన్సు మంజూరు చేయాలనీ వీరుమరో తీర్మానంలో కోరారు.

వీరంతా మునిసిపల్ సరిహద్దులకు వెలపల వున్నా అన్ని సౌకర్యాలకు నగరంపైనే ఆధారపడివున్నందున యీ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సభా సంఘం పొందేందుకు ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘముతో సహకరించగలమన్నారు.

ఫుల్ నుమా ప్రాంతంలో మరో జనరల్ ఆస్పత్రిని నిర్మించాలనీ, ప్రస్తుత పోలీసు ఆస్పత్రిని పెంపొందించి, ప్రసూతి సౌకర్యాలు కల్పించాలనీ మరో తీర్మానంలో కోరారు. ప్రభుత్వోద్యోగులకు యీ ఆస్పత్రిలో సౌకర్యం కల్పించాలన్నారు, సుల్తాన్ బజారు ఆస్పత్రి, గోల్కొండ ఆస్పత్రుల స్థాయి పెంచాలనీ, నాంపల్లి ఆస్పత్రిని పెంచాలనీ వీరుకోరారు. క్షయ ఆస్పత్రిని, ఫీవర్ ఆస్పత్రిని, పిల్లల ఆస్పత్రిని, సరోజినిదేవి ఆస్పత్రిని, విస్తరింపచేయాలన్నారు.

ఆస్పత్రులలో పనిభారం పెరుగుతున్నందున సిబ్బందినికూడా పెంచాలని అన్నారు.

ఉద్యోగ పరిస్థితులు, వసతిగృహాలు రిస్క్ అలవెన్సు మొదలయినవాటికి సంబంధించితీర్మానాలుకూడా చేశారు.

సభ ప్రారంభంలో ప్రధానినెహ్రూ నిర్యాణపట్ల సంతాపం వెలిబుచ్చారు.

డాక్టర్ జాలిగా, జయసూర్య, అబ్దుల్ కలాం సిద్దిక్ మొదలయినవారు సంతాపం తెలిపారు.

కార్యదర్శి శ్రీ జి. రామచందర్ నివేదిక చదివారు.

ఆంధ్రసారస్వత పరిషత్తు పరీక్షలు

హైదరాబాద్, మే 12

ఆంధ్రసారస్వతపరిషత్తు కార్యదర్శి దిగువ ప్రకటన చేశారు: "ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షలలో పాల్గొను విద్యార్థులు క్రింది విషయములు గమనింపగోరుచున్నాము.

ఈ సారి పరిషత్తు పరీక్షలు సెప్టెంబరు నెలలో జరుగును. తేదీలు తరువాత తెలుపబడును. ఆ పరీక్షా శుల్కములు జూలై 15 తేదీలోగా ప్రధాన కార్యాలయమునకు చేరవలెను. పరీక్షా శుల్కము విశారద పూర్వభాగమునకు రు. 10-00, ఉత్తర భాగమునకు రు. 15-00 నిర్ణయింపబడినవి తక్కిన పరీక్షా శుల్కములలో మార్పు లేదు. అభ్యర్థిపత్రములు, గుణములపట్టికలు, పరీక్షా నియమావళి అమ్మబోయే ఉన్నందున వెంటనే పంపుట సాధ్యము కాలేదు. వచ్చిన వెంటనే పంపబడును. విజయ పత్రములు సిద్ధము చేయబడుచున్నవి. అన్ని పరీక్షల అనుమతి పత్రములు ఇకమీద పరీక్షా కేంద్రములకే పంపబడును. శుల్కము నేరుగా పంపినవారికి గూడా విడిగా పంపబడవు. విశారద పరీక్షా కేంద్రాలు - హైదరాబాదు, తిరుపతి, విశాఖపట్టణములలో మాత్రమే నిర్వహింపబడును. అభ్యర్థి పత్రము పూరించి పంపునపుడే తమ చిరునామా కార్డును జతపరచి పంపినచో కేంద్ర వ్యవస్థపకుని వివరాలు మొదలయినవి తెలుపుటసాధ్యమగును. విశారద పరీక్షార్థులు తమ ఫోటోను అభ్యర్థి పత్రముపై అతికించి, దానిపై గజిటెడ్ ఉద్యోగివేగాని, ఉన్నత పాఠశాలా ప్రధానోపాధ్యాయునిచే గాని సంతకము, శీలువేయించి పంపవలెను. తెలుగురానివిభుత్వోద్యోగులకుపరీక్షా కేంద్రములు జిల్లాకొకచోటనిర్ణయింపబడును.

—....

ప్రధాని రష్యా యాత్రి ప్రాముఖ్యం

న్యూఢిల్లీ, మే 12

తన రష్యాయాత్రి చాలాప్రాముఖ్యమయినది అని భావిస్తున్నట్లు ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి కాంగ్రెసుపార్

త్రిశూలి శిఖర ఆరోహణ

కలకత్తా, మే 12

త్రిశూలి శిఖరాన్నధిరోహించ డానికి హిమాలయా సంఘమువారిచే ఏర్పాటు చేయబడిన బృందము కూమాన్ హిమాలయ పర్వతాలలో 21,210 అడుగులఎత్తున్న ఈ శిఖరాగ్రాన్ని వారము రోజులలో చేరగలరని జట్టునాయకుడు శ్రీ పి. మహా సంఘ కార్యాలయానికి పంపిన తంతి సమాచారమువలన తెలియుచున్నది.

రేడియో ఇంజనీరింగ్

వేసవి తరగతులు

4 మాసముల కోర్సు

వెంటనే చేరండి

పోరస్ రేడియో అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్

మ్యూస్ బజార్ పోలీసు స్టేషన్ ఎదుట

హైదరాబాద్

ఫోన్: 45068

పాకిస్తాన్ విమానాల గూఢచారి చర్యలు

జమ్మూ, మే 12

గతవారంరోజులనుంచి జమ్మూ రంగంలో పాకిస్తాన్ విమానాలు భారత గగన పరిధిని అతిక్రమిస్తూన్నట్లు అధికారికంగా తెలుస్తున్నది.

సైల్ కోటనుంచి ఒక పాకిస్తాన్ విమానం అంతర్జాతీయ సరిహద్దును దాటి రణబీర్ సింగ్ పురావైపు తిరిగి, తరువాత వాయవ్యదిశగా తాలినది మీదుగా పాకిస్తాన్ చేరింది. మళ్ళీ విమానం భారత ప్రాంతమయినసంకాలోకి ప్రవేశించింది. పాకిస్తాన్‌లోని చాప్రార్ గుండాయిది ప్రవేశించింది.

నేటి ఉదయం పాకిస్తానీలు ఒక పౌలికాప్టరులో జమ్మూకుపశ్చిమంగా నుపైరుతి దిశగాను గూఢచారి చర్యలు 8 గంటలసేపు జరిపినట్లు సరిహద్దు పోలీసులు గమనించారు.

ఎక్స్‌ప్రెస్ రైలులో 3వ తరగతి సీట్లు

న్యూఢిల్లీ, మే 12

సెప్టెంబరునుంచి మార్చి వరకూ, మొదటి తరగతి ప్రయాణీకుల సంఖ్య తక్కువగా వున్నప్పుడు, న్యూఢిల్లీ-మద్రాసుల మధ్య సదరన్ ఎక్స్‌ప్రెస్‌కు వారానికి మూడుసార్లు తగిలించే మొదటి తరగతి పెట్టెకు బదులు మొదటి తరగతి, మూడవ తరగతిగల పెట్టె తగిలించబడుతుంది. అంటే వారములో మూడురోజులు 40 మూడవ తరగతిసీట్లు లభిస్తాయన్నమాట. సదరన్ ఎక్స్‌ప్రెస్‌లో రోజువారీ సగటు మూడవతరగతి సీట్లు 99 స్లీపర్ బెర్తులూ, 318 సీట్లు వుంటాయి. దక్షిణరైల్వే ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘం సమావేశంలో యీ సమాచారం వెల్లడించబడింది.

కొత్తగా ఏర్పాటు చేయనున్న దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో షోలాపూర్ పూనా-థాండ్-మన్మాడు సెక్షనులు మినహాగా సికింద్రాబాద్ డివిజనులు, దక్షిణ రైల్వేకు చెందిన హుబ్లి, విజయవాడ డివిజనులు, అవసరమైన కొలది మార్పులతో చేర్చబడతాయి.

మే 1న పురపాలక సంఘము సమావేశం

హైదరాబాద్, మే 12

వాయిదా పడిన హైదరాబాద్ పురపాలక సంఘం సమావేశం తిరిగి మే 18వ మధ్యాహ్నం 3 గంటలకు దారుపఫాలోని కార్పొరేషన్ హాలులో జరుగుతుంది.

లండన్‌లోని కామన్వెల్తు ఇన్‌స్టిట్యూట్‌ను కామన్వెల్తు పార్లమెంటేరియన్ల బృందం ఇటీవల దర్శించినప్పుడు ఒక ఎందుచెట్టుపై గల తెల్ల చిలుక ఆకర్షించింది. ఈఇన్‌స్టిట్యూట్‌లో కామన్వెల్తు దేశాల చరిత్రను తెలిపే మ్యూజియం గూడా ఒకటి కలదు.

గర్ల్స్ మల్టీపర్పస్ హయ్యర్ సెకండరీ స్కూల్

నారాయణగూడ, హైదరాబాద్- (అం.ప్ర.)

ఈ పాఠశాలలో తమ బాలికల ప్రవేశపెట్టదలచిన తల్లిదండ్రులు 0-50 న. పై. చెల్లించి రిజిస్ట్రేషన్ ఫారముల పొంది పూర్తిచేసి 20-5-1965 లోపున అందచేసి అభ్యర్థినులపేర్లు రిజిష్టర్ చేయించుకోవలసినదిగా కోరుచున్నాము.

(సం) వి. నరసింహారెడ్డి

గౌరవ కార్యదర్శి.

ఆఫ్రికా ఆసియా రాజ్యాల సభలో వియత్నాం ప్రాతినిధ్యం

దక్షిణ వియత్‌నామ్ ఉపప్రధాని సంప్రదింపులు

న్యూఢిల్లీ, మే 12

త్వరలో ఆల్జీర్స్‌లో జరగనున్న ఆఫ్రోషియా దేశాల మహాసభను గురించిన వివిధ విషయాలపై ప్రస్తుతము ఇక్కడున్న దక్షిణ వియత్నాం ఉపప్రధాని, విదేశాంగశాఖమంత్రి డా॥ ట్రాన్ వాన్‌డూ విదేశాంగశాఖమంత్రి శ్రీ స్వరణ్ సింగుతోను, విదేశాంగ శాఖ అధికారులతోను చర్చలు కొనసాగిస్తున్నట్లు నేడిక్కడ తెలియవచ్చబడినది.

ఈ మహాసభలో దక్షిణవియత్నాం ప్రాతినిధ్యము గురించి, చైనా మరికొన్ని దేశాలు దక్షిణ వియత్నాంలో మూడిట రెండువంతులు వియత్‌కాంగ్ గొరిల్లా దళాల అధీనంలో వున్నందువలన, వారే సభలో ప్రాతినిధ్యము వహించాలని ప్రతిపాదించవచ్చునని ఆయన ఆందోళన వెల్లడించారని తెలియుచున్నది.

ఈ విషయములో భారత ప్రభుత్వ ధోరణి ఏదేశానికయినా ఆదేశము ప్రభుత్వమేతప్ప 'విమోచనోద్యమాలు' కాని పరిశీలకులు కాని ప్రాతినిధ్యము వహించజాలరని తెలుప బడినది.

లోక్‌సభ స్పీకరుపై రిట్ పిటిషన్

అనుమతి గురించిన నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, మే 12

లోకసభ స్పీకరుపై ఎస్. ఎస్. పి. పార్లమెంటు సభ్యుడు మధులిమాయె దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను అనుమతించవచ్చునా అనే విషయముపై నిర్ణయాన్ని పంజాబ్ హైకోర్టు సర్క్యూట్ బెంచి వాయిదా వేసింది.

యూనియన్ ప్రభుత్వము తరపున అడ్వొకేట్ జనరల్ దస్తూరీ హాజరయ్యారు.

స్పీకరుకుకూడా సమనులు జారీ చేయబడ్డాయి కాని లోకసభ ఆదేశం మేరకు ఆయన జవాబివ్వలేదు.

విన్న ప్రాథమిక విచారణ సందర్భములో ఈరాజ్యాంగ చట్టం 226 నిబంధన క్రింద పెట్టబడిన ఈ పిటిషన్‌ను అనుమతించ వచ్చునా అనే సమస్యపై అడ్వొకేట్ జనరల్, లిమాయేతరపున న్యాయవాది కొంతసేపు వాదించారు.

బిటిష్ ప్రతిపాదనపై చర్చల కొనసాగింపు

న్యూఢిల్లీ, మే 12

కచ్-సింధు సరిహద్దు తగాదా పరిష్కార విషయంలో బిటిష్ ప్రభుత్వం శాంతియుత పరిష్కారాన్ని సాధించటంలో ప్రత్యేకమయిన అభివృద్ధి ఏమీ లేదు.

గతవారం ఆఖరుకు చల్లబడిన ఈ సంప్రదింపులు మళ్ళీనిన్న బిటిష్ భారత ప్రతినిధులమధ్య ప్రారంభమయ్యాయి

బ్రిటిష్ హైకమిషనర్ జాన్ ఫ్రీమన్ నిన్న విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝాతో, ప్రధానమంత్రి కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝాతో సంప్రదింపులు సాగించారు.

కేంద్ర మంత్రి మండలి అత్యవసర కమిటీ నిన్న సమావేశమై బ్రిటిష్ కృషిని సమీక్షించింది.

బుధవారంనాడు ప్రధాన మంత్రి తనపర్యటనకు మాస్కో పయనమై వెళ్ళేలోగా ఈ బిటిష్ కృషి ఫలితం ఏమయినా తెలుస్తుందా అనేది అనుమానముగా ఉంది.

గాలిబ్ సాహిత్యం పరిశోధనకు భారత సైంటిస్టు విరాళం

న్యూఢిల్లీ, మే 12

19వ శతాబ్దానికి చెందిన ప్రముఖ కవి మిర్జాగాలిబ్ జీవితంపైన, సాహిత్యంపైన పరిశోధనచేసేందుకు అమెరికాకు చెందిన భారత సైంటిస్టు శ్రీ అతేలాదురాని 28.75 లక్షల రూపాయలను తన మరణశాసనంలో కేటాయించినట్లు విదేశాంగ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు రాజ్యసభలో ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

ఈ పరిశోధన చేయడంలో భారత సంస్థలను, పండితులను వినియోగించుకోవలసిందిగా యీ విలువనామా నిర్వహించే వారికి భారత ప్రభుత్వం కోరుతున్నట్లు ఆమె అన్నారు.

కొత్తగూడెం కాలరీలో నోటీసులు లేకుండా గుడిసెల నిర్మూలన

హైదరాబాదు, మే 12

కొత్తగూడెం లేబర్ కాలనీలో కార్మికుల గుడిసెలను నిరవధిక బొగ్గు గనుల అధికారులు తీసివేయించడం ఉచితమైన చర్యకాదని నిన్న ఇక్కడ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ గుడిసెల నివాసులసంఘం ఆందోళన వ్యక్తపరిచింది. ఈ సమావేశానికి సంఘం అధ్యక్షుడు శ్రీ సి. అండ్రిల్స్ అధ్యక్షత వహించారు,

నోటీసు ఇవ్వకుండా గుడిసెలను తీసివేయడం ఆపి కంపెనీ అధికారులు కార్మికులతో సత్సంబంధాలు నెలకొల్పుకోడం మంచిదని ఈ సంఘం ఒకతీర్మానంలో కోరింది.

3 ఓట్లు మెజారిటీతో ఫైనాన్స్ బిల్లు ఆమోదం

కామన్స్ సభలో బిటిషు ప్రభుత్వం విజయం

లండన్, మే 12

బిటిష్ ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనలకు ఒక అధికార రూపం కల్పించే ఫయినాన్స్ బిల్లు మొన్న మూడు వోట్ల మెజారిటీతో మాత్రమే ఆమోదించబడింది,

కామన్సుసభలో రెండవసారి పరీక్షనాన్ని 299-296 వోట్లతో ఆమోదించింది.

ఇండియా-ఫిన్‌లాండ్ మధ్య వ్యాపారం

నేడేఫిన్లాండ్ ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, మే 12

ఏడుగురు సభ్యుల ఫిన్లాండ్ వ్యాపార ప్రతినిధివర్గం రేపు ఇక్కడికివస్తున్నది. భారత రాజధానిలో ఈ ప్రతినిధివర్గం నాలుగు రోజులు ది భారత స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ అధ్యక్షులు బి. పి. పటేల్‌తో సంప్రదించుతుంది. ప్రస్తుతం ఇండియా-ఫిన్లాండ్‌లమధ్య వ్యాపారం రు. 8 కోట్లున్నది. యిండియా, ఫిన్లాండ్ నుండి కర్రపిప్పి, న్యూస్ ప్రింట్ ప్యాకింగ్ కాగితం, కొన్ని రకాల మెషినరీ తెప్పించుకొని ఫిన్లాండ్‌కు జనపనార కొబ్బరపీచు ఉత్పత్తులు కాఫీ, పొగాకు లక్క సుగంధ ద్రవ్యాలు ముఖ్యంగా ఎగుమతి చేస్తుంది.

జవుళి కార్మికుల వేతనాలసంఘం

హైదరాబాదు, మే 12

బట్టల మిల్లుల కార్మికుల వేతనాల సంఘ సమావేశం రేపు గుంటూరులో మే 14, 15 తేదీలలో జరుగుతుందనిబోర్డు కార్యాలయప్రకటన తెలియజేస్తున్నది.

"జగన్నాథం, రామకోటి సాక్ష్యం స్వార్థంతో కూడింది"

-అడ్వొకేట్ శ్రీలింగయ్య చౌదరి

హైదరాబాద్, మే 12

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికపై నిన్న జరిగిన విచారణ సందర్భంలో దరఖాస్తుదారు తరపు అడ్వొకేట్ శ్రీ లింగయ్య చౌదరి, శ్రీజగన్నాథం సాక్ష్యాన్ని ఖండిస్తూ, జగన్నాథం సాక్ష్యం స్వార్థముతోకూడినదన్నారు. నాదెండ్ల సమితినుంచి బావి ప్రత్యర్థికి జగన్నాథం వెయ్యి రూపాయల సబ్సిడీ పుచ్చుకొన్నాడు. సాక్ష్యము ఇవ్వడానికి నాలుగైదు నెలలకు పూర్వము ఆర్లపాడు గ్రామములోని ఒక దేవాలయము ట్రస్టీగా ఇతను నియమించబడ్డారు. ఈ నియామకము వల్ల దరఖాస్తుదారు తరపున సాక్ష్యం ఇవ్వడానికి బదులు ప్రతివాదివైపు తిరిగిపోయాడు అని శ్రీ లింగయ్య చౌదరి అన్నారు.

రెండవ పాడి శ్రీ రామకోటి కూడా ఒక ట్రస్టీయే. ఆయనకు చక్కెర పర్మిట్ లభించింది. వెయ్యి రూపాయల అప్పు, బావి ప్రత్యర్థికి గాను అదే మొత్తం సబ్సిడీ ఇచ్చారు. జగన్నాథం ఇంట్లో ఓటర్లను దాచలేదని రామకోటి కూడా అన్నాడు. ఇతని సాక్ష్యముకూడా స్వార్థముతో కూడినదేనని శ్రీ లింగయ్య చౌదరి వాదించారు.

తరువాత కనపర్తి గ్రామ ఓటర్లను గురించి శ్రీ లింగయ్య చౌదరి ప్రస్తావించారు ఆయన ఇలా అన్నారు.

"ఈ గ్రామములో రెండు కక్షలు ఉన్నాయనీ వీరిలో అధిక సంఖ్యాకులు కమ్మవారని శ్రీ చౌదరి అన్నారు. ఈ కమ్మవారిలో కొందరు రోమన్ కాథలిక్కులు. 1963జనవరి మొదటి వారములో పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ జయన్న, ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. రాఘవయ్య కాంగ్రెసునుబలపరిచారు. వీరితో కలిసి శ్రీ వెంగళరెడ్డి యీ గ్రామానికి వెళ్లారు. మాలపల్లెకూడా వెళ్ళారు. మాలలంతా లూథరన్ క్రైస్తవులు. పదేండ్ల క్రితం నిర్మాణం ప్రారంభమైన చర్చని ఎవరుపూర్తిచేస్తే వారికి తామంతా ఓటుచేస్తామని మాలలు వాగ్దానంచేశారు. శ్రీ వెంగళరెడ్డి యీపని పూర్తిచేస్తామని హామీయిచ్చి వెయ్యి రూపాయలు శ్రీ రాఘవయ్యకిచ్చి పనిప్రారంభించారు.

తరువాతవారువడ్డెరపాలెం వెళ్ళారు. పాడుపడిన బావిని ఎవరు బాగుచేస్తే వారికి ఓటుచేస్తామని వడ్డెర్లు అన్నారు. అక్కడ కూడా శ్రీ వెంగళరెడ్డితగిన సహాయం చేస్తామన్నారు. ఈరెండు పనులను ఎన్నికల అనంతరం పూర్తిచేశారు.

శ్రీ రాఘవయ్య చర్చినిర్మాణము, బావి మరమ్మతుపనిలో నిమగ్నులైనట్లు శ్రీ చౌదరి అన్నారు.

నేటికి శ్రీ లింగయ్య చౌదరి తన వాదాన్ని ముగించారు

ఉదయం జరిగిన విచారణలో ఇర్లపాడు శివారైన అమీన్‌సాహెబ్ పాలెం ఎలావర్తడింది వివరించారు. ఈ ప్రాంతంలోని రైతులంతా కమ్మవారనీ, వారంతా చంద్రమౌళి అభ్యర్థిత్వాన్ని బలపరచారని ఆయన అన్నారు.

ఎన్నికలకు రెండురోజులుముందుగా శ్రీ బ్రహ్మానందరెడ్డి సోదరుడు శ్రీ వెంగళరెడ్డి శ్రీహనాటి పుల్లయ్య అనేవ్యక్తిని కలిశారు. శ్రీ పుల్లయ్య కొడుకుయిరుకుజిల్లా సిరిసిల్లలో పోలీసుశాఖలోపని చేస్తున్నాడు. శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఓట్లుప్రచారము చేస్తే పోలీసు సంపాదించగలనని శ్రీ వెంగళరెడ్డి హామీయిచ్చారు. శ్రీ పుల్లయ్య కొందరు ఓటర్లను కలిసి, ఒక్కొక్కరికి 30 రూపాయలిస్తి పరతు పై 30 మందిని కాన్వాసుచేశారు. శ్రీ వెంగళరెడ్డి రూడా ఆసమయంలో అక్కడే

దాకపోకలు

ముఖ్యమంత్రి కె. బ్రహ్మానందరెడ్డి 17వ తేదీన శ్రీశైలానికి కారులో బయలుదేరి వెళుతారు. అక్కడ శివాజీ గోపురం ప్రారంభోత్సవకార్యక్రమంలో పాల్గొంటారు నుర్నాడు తిరుమలకు వెళుతారు. 20వ సోమవారం హైదరాబాద్‌కు, చిత్తూరులనుసందర్శిస్తారు. మర్నాడు చిత్తూరులో సెంట్రల్ జ్ఞానకుటీరభవనప్రారంభోత్సవంలోనూ ఆంధ్రప్రదేశ్ మోటారు ఆపరేటర్ల 14వ సమావేశం ప్రారంభోత్సవములోనూ పాల్గొంటారు. తర్వాతహార్సీ కొండలకు వెళుతారు. తిరిగి వీరు 22వ తేదీన బెంగుళూరునుండి విమానములో రాజధానికి చేరుకుంటారు.

కేంద్ర సమాజ వికాస సహకార శాఖా డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. మూర్తి 20వ తేదీ ఉదయం 8-45 గం॥ లకు పూరీ - హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌లో ఏలూరునుండికిం ద్రాబాదుకు వస్తారు. అదే రోజు సాయంకాలము 7-45 గం॥ లకు విమానములో ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు. రాజధానిలో వుండే సమయంలో వీరికిలేక్‌వ్యూఅతిథి గృహంలో బస ఏర్పాటు చేయబడుతుంది.

వున్నారు. శ్రీ వెంగళరెడ్డి స్నేహితుడు శ్రీ జగన్నాథం కూడా అక్కడకలిశాడు. పోలింగు రోజుకుముందు రాత్రి యీ 30 మంది ఓటర్లు జగన్నాథము ఇంట్లో సమావేశం కావాలని ఏర్పాటు చేసి కొన్నారు. దాని ప్రకారం అమీన్ సాహెబ్ పాలెంనుంచి 30 మంది ఇర్లపాడు వెళ్లారు. జగన్నాథం ఇంట్లో వారు చేరారు. పోలింగురోజు ఉదయం 10 గంటలకు శ్రీ వెంగళరెడ్డి శ్రీ జగన్నాథం ఇంటికివెళ్ళారు పోలింగు ప్రారంభమైన తరువాత 14 మందిని పోలింగు స్టేషన్‌కు పంపించారు. మిగిలినవారు ఇంట్లోనే వున్నారు.

14 మంది తిరిగి రాగానే శ్రీ వెంగళరెడ్డి, జగన్నాథంలకు వీరు నిజంగా శ్రీ బ్రహ్మానందరెడ్డికే ఓటుచేశారా? లేదా అని అనుమానం వేసింది అందువల్ల మిగిలినవారినిపోలింగ్ స్టేషనుకు పంపవద్దని శ్రీ వెంగళరెడ్డి తన అనుచరులకు ఉత్తర్వు లిచ్చారు. దాని ప్రకారము పోలింగు పూర్తయేవరకు వీరిని శ్రీ జగన్నాథం ఇంట్లోనే వుంచారని శ్రీ లింగయ్య చౌదరిఅన్నారు.

పిటిషనర్ తరపున 4 గురు సాక్షులను విచారించగా వీరు కూడా యీ సంఘటనను బలపరచారు. ఒకటవప్రతివాది ఈఆరోపణలను తిరస్కరించారే కాని దానికి తగిన సాక్ష్యాధారాలు చూపలేదని శ్రీ లింగయ్య చౌదరి వాదించారు.

నేటి నూతన చిత్రము

సిల్వర్ స్క్రీన్ వారి

సంగ్రామ్

(కలర్‌లో కొంతభాగం)

తా॥ దారాసింగ్, గిరిజాశంకర్, రంధావ, అరుణా ఇరాని, మదన్ పురి, ఉమా దత్, కింగ్ కాంగ్.

దర్శకత్వం: బాబుభాయ్ మిస్త్రి

సంగీతం: లాలా అసార్ సజ్జాద్

ప్యాలెస్ హైదరాబాద్ — సరాన్ సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 9-30, 6.30, 9-30

అలంకార్ టాకీస్ - లాలాగూడ్

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

36 వ సంయుక్త వారం

మూవీ టాకీస్ వారి

పాండవ వనవాసము

దర్శకత్వం K. కామేశ్వరరావు, సంగీతం G.S.R. ఆంజనేయులు

రాహత్ సికింద్రాబాద్ — రీగల్ హైదరాబాద్

ప్రతిరోజు 2 ఆటలు

—వాణి రిలీజ్.

17 వ వారం

జోహార్ ఫిల్మ్స్ వారి:

జోహార్, మహమూద్ నటించిన

గోవా

తా: మహమూద్, ఐ. యస్. జోహార్, సిమి, సోనియా సహాని.

దర్శకత్వం: ఐ. యస్. జోహార్

రాయల్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

8వ సంయుక్త వారం

మూవీ టాకీస్ వారి

సత్యహరిశ్చంద్ర

అశోక్ - హైదరాబాద్

మినర్వా - సికింద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30.

మరియు

మార్కండేయ వరంగల్ — మోహన్ నిజామాబాద్

సుందర్ - ఖమ్మంమెట్

—విజయ రిలీజ్.

4వ సంయుక్త వారం

కిషోర్ సాహు:

పూనమ్-కి-చాంద్

(వయోజనులకు మాత్రమే)

తా: మనోజ్‌కుమార్, కుముద్ ఛుగాని, నందిని, శివ్‌కుమార్, జయశ్రీ, సేనగుప్తా, లాజేంద్రనాథ్, ప్రవీణ్ చౌదరి, కిషోర్ సాహు.

నిర్మాణం, దర్శకత్వం: కిషోర్ సాహు

సంగీతం: సలీల్ చౌదరి

నౌరంగ్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

ఆటలు: 3-15 6 30, 9-30.

మరియు

రీగల్ బోరంగాబాద్ — చిత్రలేఖ

—విజయ రిలీజ్.

నేడే చూడండి

దీపక్: హైదరాబాద్ - అజంతా: సికింద్రాబాద్

టాలీవుడ్ మూవీస్

తేనెమనసులు

(ఈస్ట్‌మన్ కలర్ చిత్రం)

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు * నిర్మాత: C. సుందరం * కథ: విశ్వం.

దీపక్ - హైదరాబాద్ — అజంతా - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9 30 — ఆటలు 6-00 9-30

రేపటి నుండి: సెలక్టు - థియేటర్

నేడే చూడండి — నేడే చూడండి

కమల్: హైదరాబాద్ - రాజేశ్వర్: సికింద్రాబాద్

విశ్వమీనాక్షి ఫిల్మ్స్ సమర్పణ

చీకటిరోజు

నిర్మాత: దర్శకత్వం

రోజు 3 ఆటలు 2-30, 6-00, 9-30

6వ సంయుక్త వారం

విఖ్యాతి మిత్రా వారి:

జీచాహ్తా హై

తా: జాయ్‌ముఖర్జీ, రాజశ్రీ, రాజేంద్రనాథ్, ఆనందనాదేవి, మోతీలాల్, నజీర్ హుస్సేన్, జీవన్, శ్యామ్, పూర్ణిమ.

దర్శకత్వం: విభూతిమిత్ర.

సంగీతం: కళ్యాణ్‌జీ-ఆనంద్‌జీ

బసంత్ హైదరాబాద్ — బాయిబాకిస్ బోలారం

ఆటలు: 3-15, 6-00, 9-30

-మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్

లకిడీ-కా-పూల్ హైదరాబాద్ మధ్య

బి. వెంకటరత్నం

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

డైనేజ్ డివిజన్, ఎమ్. సి. హెచ్.

రేడియో ఇంజనీరింగ్

వేసవి తరగతులు

4 మాసముల కోర్సు

వెంటనే చేరండి

పోరస్ రేడియో అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్

మ్యూస్ బజార్ పోలీసు స్టేషన్ ఎదుట

హైదరాబాద్

ఫోన్: 45068

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

డైనేజ్ డివిజన్

టెండర్ నోటీసు

1. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పత్తర్‌గట్టి బ్రాంచిలో ధరావతు పైకం డిపాజిట్ చెల్లించి చలాన్ ఫారమును జతపరచి నిర్ణీత ఫారములో విడిగా సీల్డుటెండర్లు 24-5-1965 సా॥ 4-0 గం॥ అందునట్లు కోరబడుచున్నవి. అట్టి వాటిని అదేరోజు సా॥ 4-30 కు తెరువబడును.

2. టెండర్ ఫారములకు దరఖాస్తులు 20-5-1965 వరకు తీసుకోబడును. టెండర్ ఫారములు దిగువ సంతకం చేసిన వారి కార్యాలయం నుండి 17-5-65 నుండి 22-5-65 వరకు టెండర్ ఫారంనకు చెల్లించి కొనదగును హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పత్తర్‌గట్టి బ్రాంచిలో చెల్లించి చలాన్ చూపి పొందవచ్చును.

3. ఏ కారణము చూపక అన్ని టెండర్లు లేక ఏ టెండరయిన అంగీకరించుట లేక నిరాకరించే హక్కు మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘానికి గలదు.

వరుస సంఖ్య	పని పేరు	టెండర్ ఫారం	2½% కొట్టివేయబడు డిపాజిట్	టెండర్ డిపాజిట్	పూర్తి చేయుటకు నెల సరఫరా చేయుటకు గడువు
1.	నిజాం దాబాద్, నామాలగుండు మైలారుగడ్డ స్మశాన భూమి ప్రక్కన సర్వెంట్స్ క్వార్టర్స్ నిర్మాణం.	4,400/-	108/-	2/-	1½ నెల
2.	బంజారాహిల్స్ శిశు సంక్షేమ కేంద్రంవద్ద 8 సీట్ల పాయిఖానా నిర్మాణం.	6,000/-	150/-	2/-	2 నెలలు
3.	బేగంబజార్‌లో బ్రాహ్మణవాడి మార్కెట్ వద్ద ఎస్. డబ్ల్యు. క్వార్టర్స్ నిర్మాణం.	4,780/-	116/-	2/-	1½ నెల
4.	8" పరిధిగల జి. ఐ. పైప్ మరియు జి. ఐ. స్పెషల్స్ సప్లయి అండ్ డెలివరీ (రి-టెండర్)		260/-	2/-	1 నెల
5.	నిజామాబాద్ సీతాఫల్ మండి, చిల్కలగూడాలో డ్రయినేజీ మెయిన్స్ వేయుటకు ఉపయోగించే నాన్-ప్రెషర్ పైపు ఆర్. సి. సి. 15" పరిధిగలవి సప్లయి అండ్ డెలివరీ.	7,210/-	180/-	2/-	2 నెలలు
6.	ప్రతి ఫుట్ బాల్వ్ 25' పొడవు కలిగిన డెలివరీ పైప్స్ మరియు సక్షన్‌తో పూర్తి ఏర్పాట్లు 5 హెచ్. పి. ఆయిల్ ఇంజన్‌కు డైరెక్టు కలుపబడు ఇంపెల్లర్ టైపు ఓపెన్ వాన్‌తో మరియు 8" × 4" డిటాచబుల్ పంప్ సెట్ల సప్లయి అండ్ డెలివరీ.	10,000/-	250/-	2/-	2 నెలలు
7.	పూర్తి డైరెక్ట్ డ్రైవింగ్ ఇంజన్‌తో జేర్పబడిన (మోనోబ్లాక్ టైప్) ఎక్స్‌డిల్లింగ్ మిషన్ సప్లయి అండ్ డెలివరీ.	5,000/-	125/-	2/-	1 నెల
8.	జిల్లా నెం. 15 లో బాజారంవద్ద శ్రీ అచ్చయ్య మరియు మహమ్మద్ పరూక్‌కుచెందిన లేబొటరీ డెయిన్‌కు ఎస్. బి. ఎస్. నెం. ఎస్. 48/ఎ మరియు వాటి బ్రాంచీలు వేయుట.	31,010/-	880/-	2/-	4 నెలలు
9.	(నిజామాబాద్) కోర్టు క్లబ్ సమీపమున ఆర్. సి. సి. సబ్ డ్రెయిన్ ఉపయోగమునకు 18" నుండి 10" పరిధి సి. ఐ. స్పెషల్స్ సప్లయి అండ్ డెలివరీ (రి-టెండర్)	7,610/-	140/-	2/-	1 నెల

షిల్లాంగులో పాకిస్తాన్ వాణిజ్యకార్యాలయం మూసివేత

న్యూఢిల్లీ, మే 12

షిల్లాంగ్‌లో ఉన్న పాకిస్తాన్ సహాయ హైకమీషనరు కార్యాలయాన్ని జూన్ 1 నుంచి మూసివేయాల్సిందని పాకిస్తాన్ హైకమీషనరును అడిగినట్లు ఇక్కడ తెలియవచ్చింది.

భారత వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నది కాబట్టి మూసివేయాల్సిందని కోరినట్లు తెలుస్తున్నది.

తూర్పు పాకిస్తాన్‌లోని రాజ్‌షాహిలో భారత హైకమీషనరు కార్యాలయాన్ని పాకిస్తాన్ ఇటీవలే మూసివేసారు.

మన రక్షణ విధానం లోపభూయిష్ఠంగా ఉన్నదట

ఎస్.యస్.పి. విమర్శ

హైదరాబాద్, మే 12

భారత ప్రభుత్వ రక్షణ విధానం భయంతో, అనిశ్చయంతో, అవివేకముతో కూడుకొని ఉన్నదని, భారత సరిహద్దులని ప్రభుత్వం కాపాడలేకపోవడం శోచనీయమని రాష్ట్రసంయుక్త సోషలిస్టుపార్టీ కమిటీ ఒక తీర్మానము చేస్తూ కఠినంగా విమర్శించింది.

ఈ తీర్మానాన్ని ఆమోదిస్తూ కమిటీ ప్రభుత్వాన్ని ఇలా కోరింది: కాశ్మీర్ సమస్యను ఐక్యరాజ్యసమితి నుంచి ఉపసంహరించుకోవాలి. కచ్ సరిహద్దునుండి పాకిస్తాన్ తరిమికొట్టేయాలి. టిబెట్ స్వాతంత్ర్యాన్ని మనం గుర్తించాలి. 1947 లో ఉన్న సరిహద్దురూపాన్ని పునరుద్ధరించాలి.

ఈ రాష్ట్రకమిటీ సమావేశానికి శ్రీ ముకుందరెడ్డి అధ్యక్షత వహించారు. యు.యల్ ఏ, శ్రీ టి.కె.ఆర్. శర్మ కార్యదర్శిగా నామినేట్ చేయబడినారు.

రాష్ట్రకమిటీకి శ్రీ కె. వెంకటేశ్వర్రావు, శ్రీ యమ్.వి. రామస్వామి, శ్రీ యన్. నరసింహారెడ్డి, శ్రీ వి. సూర్య నారాయణ మూర్తిని కమిటీ కోఆప్టు చేసినది. రాష్ట్ర పార్లమెంటరీ కమిటీకి శ్రీ దేవేంద్రపురి గోస్వామి

మధులిమాయెపై సభాహక్కుల తీర్మానం

కోర్టు తీర్పు వచ్చేవరకూ నిలుపుదల చేస్తూ లోకసభ స్పీకరు ప్రకటన

న్యూఢిల్లీ, మే 12

స్పీకరుపై కోర్టులో రిట్ పిటిషన్ వేసి కొన్ని ఆరోపణలు చేసినందుకు కొంత మంది సభ్యులు శ్రీ మధులిమాయెపై సభాహక్కులతీర్మానాన్ని ప్రతిపాదించగా, కోర్టువారితీర్పు వచ్చేవరకూ ఆ తీర్మానం వేచివుండాల్సి వుంటుందని తెలియచేశారు.

అటార్నీ - జనరల్ కోర్టులో వాదించిన పద్ధతి సభా హక్కులకు భంగకరమనే తీర్మానాన్ని శ్రీ లిమాయె ప్రతిపాదించగా, దానిని స్పీకర్ అనుమతించలేదు.

అటార్నీ జనరల్ తన ఇష్టము వచ్చినట్లు వాదించే హక్కు ఆతనికున్నదని, అది సభాహక్కులకు భంగకరం కానేరదని స్పీకరు అన్నారు.

ఈ తీర్మానాన్ని కూడా నిలిపివుంచమన్న లిమాయే అభ్యర్థనను స్పీకరు తిరస్కరించారు.

భారతీయ నాయకులకు వియత్నాం సంఘర్షణల గురించి ఎంతోతెలుసు

టాన్‌వాన్‌డో కృతజ్ఞతలు

సైగాన్, మే 12

దక్షిణ వియత్నాం ఉపప్రధాన మంత్రి విదేశీయాంగమంత్రి టాన్ వాన్‌డో నిన్ననే స్వదేశానికి తిరిగి వచ్చారు. ఆయన ఇక్కడికి రాగానే భారతదేశ లో తనకులభించిన ఆదర సత్కారాలకు కృతజ్ఞతలుతెలుపుతూ భారతదేశ నాయకులకు వియత్నాం వివాదంగురించి చాలా తెలుసునని, అదితనకే ఆశ్చర్యం కలిగించిందని అన్నారు.

తాను రాష్ట్రపతి, ప్రధాని, విదేశీయాంగమంత్రిని కలుసుకొని చర్చలు జరిపానని ఇంకా ఇతరనాయకులతో కూడా సంభాషించానని, పారందరికీ ప్రస్తుత వియత్నాం పరిస్థితిగురించి అనుకున్నదానికంటే చాలా తెలుసునని వాన్‌డో అన్నారు.

చైర్‌మన్‌గా నామినేటు చేయబడినారు.

కిసాన్, వ్యవసాయకార్మికులవ స్థల కార్యకలాపాలను చూడడానికి శ్రీ యస్. మల్లయ్యతో కూడుకున్న ఒక పబ్లిక్ కమిటీని నియమించారు.

ఆతరువాత ప్రభుత్వ ఆహార విధానంపై ఒక తీర్మానము చేస్తూ ప్రస్తుత ఆహార క్లిష్ట పరిస్థితి ప్రభుత్వ లోపభూయిష్ఠమైన విధాన వల్లనే తీవ్రమైనదని విమర్శించారు. ధరలు నిర్ణయించిన వాటిని అమలుచేయకుండా కొత్తగా మళ్ళీ ధరలను నిర్ణయించడం ఈ పరిస్థితులలో రైతులు-వినియోగదారులు కొల్లగొట్టబడినారని, అందుకు ప్రభుత్వము సత్వర చర్యలు తీసుకొని ప్రజలందరికీ తిండిగింజలు సరఫరాచేసే బాధ్యత వహించవలసిదని ఈ తీర్మానము విజ్ఞప్తి చేసింది.

వచ్చే ఆగస్టు-సెప్టెంబరు నెలలలో ఆహారపరిస్థితి విషమించవచ్చని, ఆ పరిస్థితిని ఎదుర్కొడానికి సోషలిస్టు సభ్యులంతా సిద్ధంగాఉండాలని మరో విజ్ఞప్తిలో కమిటీ పేర్కొన్నది.

ఆహార కార్పొరేషనుకు ఆంధ్రనుంచి 3న్నర లక్షల టన్నుల బియ్యం సరఫరా

వివరాలపై ఈనెల 15న నగరంలో చర్చలు

మద్రాసు, మే 12

ఆంధ్రప్రదేశ్ తన వేసవిపంటనుంచి 3 న్నర లక్షల టన్నుల బియ్యాన్ని ఆహార కార్పొరేషనుకు సరఫరా చేస్తుంది. ఇందులో 1 న్నర లక్షల టన్నుల బంగారుతీగెల బియ్యంఉంటుందని ఇక్కడ తెలియవచ్చింది.

మే 15 వ తేదీన కార్పొరేషను, ఆంధ్రప్రభుత్వ ప్రతినిధులు హైదరాబాదులో సమావేశమై ఇవి ఎలా ఎగుమతి చెయ్యాలనే విషయంపై చర్చిస్తారు.

మొదట రోజుకు 2500 టన్నుల చొప్పున 75 వేల టన్నుల బియ్యాన్ని తీసుకొని వెళ్ళటానికి కావలసిన వాగెనులు సరఫరా కావటానికి రైల్వేతో ఏర్పాట్లు జరిగాయి. దారిలో చెడిపోకుండా ఉండటానికిగాను పెట్టె వాగెనులనే ఏర్పాటు చేస్తున్నారు.

ఏప్రిల్ ఏడవ తేదీన ఆంధ్రనుంచి కాలికట్‌కు పంపిన 2970 బస్తాలలో 150 బస్తాల బియ్యం మాత్రమే చెడిపోయాయని ఇక్కడ తెలిసింది.

కాల్పుల విరమణకు ప్రధాని అంగీకరిస్తే ప్రజ ఆమోదించవట

— శ్రీ వాజ్‌పేయ్

న్యూఢిల్లీ, మే 12

పాకిస్తాన్ దురాక్రమణ చేసిన ప్రాంతాన్నుంచి వెనక్కు తగ్గిక మును పే బ్రిటన్ ఒత్తిడికి శాస్త్రి లొంగిపోయి కాల్పుల విరమణకు అంగీకరించాడని జనసంఘం నాయకులు శ్రీ వాజ్‌పేయ్ ఆరోపించారు.

ఇక్కడ జరిగిన ఒకబహిరంగసభలో మాట్లాడుతూ పాకిస్తాన్‌ను వెనక్కు తగ్గమనకుండా వుండటములో బ్రిటన్ తన పాకిస్తాన్ అనుకూల వైఖరిని ప్రదర్శించుకొన్నదన్నారు.

సింధు - కచ్ సరిహద్దు యేమిటో బ్రిటన్‌కు తెలిసినట్లు మరే దేశానికి తెలియదు అయినా, భారతదేశ పట్ల ప్రతికూల వైఖరినే అవలంబించింది. బ్రిటన్ అని ఆ సభలో బ్రిటన్‌ను విమర్శించారు.

ఈ సరిహద్దు యుద్ధం వ్యవహారం అంతా సైన్యానికే వదలిపెట్టామని ఒక పక్క చెబుతూ రెండో ప్రక్క ఢిల్లీనుంచి కాల్పుల విరమణకు అంగీకరించటం జరిగిందని ఆరోపించారు.

పాకిస్తాన్ తనదని వాదించే 3500 చదరపు మైళ్ళ దానికి భారాదత్తం చేసే ఏ ఒడంబడికనూ భారత ప్రజలు అంగీకరించబోరని స్పష్టం చేశారు.

20 లక్షల మంది తో కూడిన సైన్యాన్ని ఏర్పాటు చేయాలని అయన సూచించారు.

జరిగిన పొరపాటు "ఢిల్లీదర్బారు" వల్లనే కాని సైనికులవల్ల కాదని అన్నారు.

దేశరక్షణకు ముస్లిముల ప్రతిజ్ఞ

న్యూఢిల్లీ, మే 12

భారతదేశంపై పాకిస్తాన్ సాగిస్తున్న దురాక్రమణను ఖండిస్తూ, భారతముస్లిములు దేశ రక్షణకోసం ఏ త్యాగానికయినా సిద్ధమేనని ఇక్కడ జరిగినఒక ప్రముఖ ముస్లిముల సమావేశములో తీర్మానించారు.

పాకిస్తాను తన దురాక్రమణకుకాశ్మీరులో ప్రారంభించి కచ్‌వరకూ వచ్చిందని తీర్మానంలో పేర్కొన్నారు.

సమావేశానికి పార్లమెంటుసభ్యులు అబిద్ అలీ, బి ఇస్లాం, మొహిబుల్ హక్, జి ఎం. మీర్ హాజరయ్యారు.

వర్షాకాలంలో భారీఎత్తు యుద్ధానికి వియతు కాంగ్ దళాలతయారీ

లండన్, మే 12

వియత్నాంలో వచ్చే వర్షాకాలంలో పెద్దయుద్ధం జరుగవచ్చునని మాంచెస్టరు విదేశీయాంగశాఖ కార్యదర్శి ప్యాట్రిక్ గోర్డన్ వాకర్ నిన్న అన్నారు.

ప్రత్యేక బిటిషు రాయబారిగా ఆగ్నేయాసియా పర్యటనచేసివచ్చిన వాకర్ వియత్‌కాంగ్ దళాలు తమ బలాన్ని పుంజుకొని వానాకాలములో భారీయెత్తున యుద్ధం చేయడానికి సిద్ధపడుతున్నారనేమాట వాస్తవమని చెప్పారు.

రాష్ట్రీయ టెన్నికాయిట్ జట్లు

హైదరాబాదు, మే 12

ఈనెలలో ఇక్కడ జరుగనున్న జాతీయ టెన్నికాయిట్ ఛాంపియన్‌షిప్ పోటీలలో రాష్ట్రానికిప్రాతినిధ్యం వహించేందుకు 9 మంది పురుషులను, అయిదుగు మహిళలను ఎన్నిక చేసినట్లు రాష్ట్రటెన్నికాయిట్ సంఘప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. వెంకట్రామారెడ్డి నేడు ఇక్కడ ప్రకటించారు.

జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే రాష్ట్ర టెన్నికాయిట్ జట్లు ఈవిధంగా వుంటాయి:

పురుషులు: నరసింగరావు, ఎం. శ్రీనివాస్, వి. సత్యనారాయణ(ఆర్.టి.సి.ఆర్.) టి. రామమూర్తి, వి. రామకృష్ణ, సతీశ్‌చంద్ర (వి.వి.కళాశాల). కె.ఎం. మలక్ (ఆర్.ఆర్.సి.), జేమ్స్ ఎమాన్యేల్ (లాలాగూడా వర్క్‌షాపు) శంకర రెడ్డి (బొల్లారం)

మహిళలు: ఎస్. కుసుకర్ణి మంగళ, (వి.వి. కళాశాల) షరికాలె (మహారాష్ట్ర మండలి) రజనీ జోషి, అల్కా (విక్టరీ ప్లే గ్రౌండ్).

శ్రీయుతులు జగబత్త, సత్యనారాయణగారలు వరుసగా పురుషులు,స్త్రీల జట్లకు శిక్షకులుగా వ్యవహరిస్తారు.

ఇటలీ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు; బ్యూనోకు మహిళల టైటిల్

రోమ్, మే 12

వింబుల్డన్ ఛాంపియన్ మెరియా బ్యూనో (బ్రాజిల్), నిన్న ఇక్కడ జరిగిన ఇటలీ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ ఫైనల్‌లో నన్సీ రిచే (అమెరికా) ను ఓడించింది. స్కోరు: 6-1, 1-6, 6-3.

25 సంవత్సరాల ప్రాయంగల మారి బ్యూనో ఇప్పటికి రెండు పర్యాయాలు-1958, 1961- ఈబిరుదాన్ని గెలుచుకున్నది కుమారి రిచే (22 సంవత్సరాలు) అగ్రశ్రేణి అమెరికా ఆటకత్తె.

న్యూజీలాండ్‌కు ఇన్నింగ్స్ పరాజయం

మాంచెస్టర్, మే 12

న్యూజీలాండ్-లంకాషైర్ క్రికెటు జట్లకు మధ్య ఇక్కడ నిన్న ముగిసిన మూడురోజుల మ్యాచ్‌లో న్యూజీలాండ్ జట్టు ఇన్నింగ్స్ ఆరువరుగుల కొరతతో తీవ్రపరాజయం పొందింది వర్షం మూలముగా ఒక రోజు ఆట జరగలేదు.

తుదిస్కోరు వివరాలు: లంకాషైర్ 225. న్యూజీలాండ్ 115, 104.

ఆసియాబ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

బొంబాయి, మే 12

ఈ సంవత్సరం అక్టోబరు 30 నుంచి నవంబరు 14 వ తేదీ వరకు లక్నోలో జరుగనున్న ప్రథమ ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే భారత జట్టుకు ఆటగాళ్ళను, హైదరాబాదులో గత ఆగస్టు 12 నుంచి 17 వ తేదీవరకు జరిగిన దక్షిణ భారతబ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ బొంబాయిలో ఆగస్టు 20 నుంచి 25వ తేదీవరకు జరిగిన క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా ఛాంపియన్‌షిప్ పోటీల్లో అయా క్రీడాకారులు ప్రదర్శించిన సామర్థ్యం ప్రాతిపదికపై ఎన్నికచేయడంజరుగుతుందని అఖిలభారతబ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్ చడ్డా నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఈ పోటీలకు బృందాలనుంచిఎంట్రీలను స్వీకరించడానికి ఆగస్టు 15వ తేదీని బహిరంగపోటీలకు ఎంట్రీలను స్వీకరించడానికి ఆగస్టు 31 వ తేదీని గడువుగా నిశ్చయిస్తూపైసంఘం కార్యవర్గ సమావేశంలో తాత్కాలికంగా నిర్ణయించారు. భారత జట్టుకు శిక్షణ ఇచ్చే నిమిత్తం లక్నోలో క్టోబరు 6 నుంచి 26 వ తేదీ వరకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించడానికి 1966 వ సంవత్సరంలో భారత దేశములో పర్యటించేదుకున్యూజీలాండ్ బ్యాడ్మింటన్ జట్టును ఆహ్వానించడానికి కూడా నిర్ణయించారు.

ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడోత్సవాలు

బుడాపెస్టు, మే 12

ఈ సంవత్సరము ఆగస్టు 20 నుంచి 31వ తేదీ వరకు ఇక్కడ జరుగనున్న ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడోత్సవాలలో 35 దేశాలకు చెందిన 3,000 క్రీడాకారులు పాల్గొనగలరనీ మొదటి సారిగా ఈ ఉత్సవాలకు భారీ బృందాన్ని పంపడానికి అమెరికా వాగ్దానము చేసిందనీ అంతర్జాతీయవిశ్వవిద్యాలయ

విలీనం తిరుగులేనిది శ్రీ సాదిక్ ప్రకటన

శ్రీనగర్, మే 12

కాశ్మీరులో జనవాక్య సేకరణ సిద్ధాంతాన్ని ప్రచారం చేసేవారు ఆకాశ హర్మ్యాలు నిర్మించుకొంటున్నారని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ నేడు ప్రకటించారు

జమ్ము కాశ్మీరులు ఇండియాలో అంతర్భాగాలనీ, ఇండియాలో వాటి విలీనం తిరుగు లేనిదనీ ఆయన అన్నారు. సార్వభౌమాధికారాలుగల దేశంలోని ఏ భాగానికి తన భవిష్యత్తును నిర్ణయించుకొనే అధికారం లేదని ఆయన అన్నారు.

దక్షిణాదినుంచి తరలివచ్చిన వందసుందరి విద్యార్థుల సమావేశంలో సాదిక్ ప్రసంగించారు.

సరిహద్దు పొడుగునా పాక్‌చే సమరసన్నాహాలు

అమృత్‌సర్, మే 12

పెద్ద-పెద్ద చెట్లవెరుక పొదలవెరక పాకిస్తాన్ తన సేనలను కేంద్రీకరించి ట్యాంకులకు ఇంకాఇతరఅయుధాలకు చాటుగాఈచెట్లను ఉపయోగిచుకొని పెద్దయెత్తున యుద్ధపు ఏర్పాట్లుచేస్తూవుందని, ఇండియా-పాకిస్తాన్ సరిహద్దులోని పాక్ భూభాగంలో చురుకుగా సాగుతున్న ఈకార్యకలాపాలను మన రహస్య సమాచారశాఖవారు జాగ్రత్తగా కనిపెట్టారని తెలుస్తున్నది.

సరిహద్దు పొడుగునా లాహోర్-ఖాల్రా రోడ్, లాహోర్- వాఘా రోడ్, సియాల్‌కోట్, కాసుర్ సుధీరా, ఖాసిన్, నార్వాల్ వైపున వున్న ప్రాంతాలల్లో కందకాలు కూడ వారు తవ్వుతున్నారని ఈరహస్యదళం తెలుపుతున్నది.

ఇండియాలో అంధత్వం: మశూచి చాలావరకు హేతువు

సిడ్నీ, మే 12

ఇండియాలో కనీసం 50 లక్షల మంది అంధులున్నారని దక్షిణవేల్సు కంటినిపుణుడు డాక్టర్ ఎఫ్. గెగరి రాబర్ట్సు నేడు అన్నారు.

ఇటీవల కొందరు ఆస్ట్రేలియన్ నేత్రవైద్యులతో కలసి ఇండియాలో తాన పర్యటించిన ప్పుడు కలిగిన అనుభవాలపై రోటరీ క్లబ్‌లో రాబర్ట్సు ప్రసంగించారు.

సంచార నేత్రచికిత్స కేంద్రంవారు యీ పర్యటన ఏర్పాటుచేశారు. 1962 లో మెల్బోర్న్‌లో యీ సంస్థను స్థాపించారు.

ఇండియా థాయ్‌లాండ్ మొదలైన వెనుకబడినదేశాలలో అంధులకు సహాయపడేందుకు డాక్టర్ జె. ఎల్. బేగ్నిల్ యీ సంస్థను ఏర్పాటు చేశారు.

ఇండియాలో 12 లక్షల మంది పిల్లలు అంధులని డాక్టర్ రాబర్ట్సు అన్నారు.

డాక్టర్ రాబర్ట్సు బృందం ఇండియాలో పర్యటించినప్పుడు 8 వేల మంది అంధులను పరీక్షించారు 500 ఆపరేషన్లు చేశారు.

మశూచివల్ల అనేకమందికి అంధత్వం వస్తున్నట్లు ఆయన అన్నారు.

వెయ్యికిలోవాట్లట్రాన్స్‌స్మిటర్లు

బొంబాయి, కలకత్తాలలో స్థాపన

న్యూఢిల్లీ, మే 12

రష్యా, యుగోస్లావియా దేశాల నుంచి వెయ్యేసి కిలోవాట్ల మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్లు తెండు దిగుమతిచేసుకొని కలకత్తాలోనూ, బొంబాయికి దగ్గరగానూ నెలకొల్పనిశ్చయించినట్లు సమాచార శాఖ ఉపమంత్రి శ్రీపట్టాభి రామన్ నిన్న రాజ్యసభలో ప్రకటించారు.

రష్యానుంచి వచ్చే ట్రాన్స్‌మిటర్లు ఒక సంవత్సరంలోగానే నిర్మింపబడతాయని, యుగోస్లావియాలో వొప్పందం ఖరారు చేసుకోబడుతూందని చెప్పారు

సరిహద్దుప్రాంతాలలో వుండేవారికి ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారము చేయటానికోసం 250 వాట్లషార్టువేవ్ ట్రాన్స్‌మిటర్లు ఈ ప్రణాళిక ఆఖరులోగానే నెలకొల్పబడతాయని శ్రీమతి ఇందిరా గాంధి తెలియజేసింది.

ఆస్సాయ్ చిన్ గురించి "సోవియట్" భూమి తప్పుడు వార్త

బుద్ధిపూర్వకంగా చేయలేదని స్వరణ్ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, మే 12

"సోవియట్ భూమి" పత్రిక 1965 ఫిబ్రవరి సంచికలో ఆస్సాయిచిన్ ప్రాంతాన్ని చైనాభాగంగా చూపుతూ ప్రదర్శించిన పటాన్ని గురించి ఇండియా ప్రభుత్వం రష్యన్ అధికారుల దృష్టికి తెచ్చిందనీ. యిది బుద్ధిపూర్వకంగా చేసిన తప్పుకాదనీ విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడురాజ్యసభలో శ్రీ జి. కె. కపూర్ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

బొంబాయి పోలీస్ స్టేషన్‌పై ముస్లింలు రాళ్లు రువ్వినవైనం: ఏడుగురు అధికారులకు 13 కానిస్టేబిల్స్‌కు గాయాలు

బొంబాయి, మే 12

కోపోద్రిక్తులైనటువంటి షియా ముస్లిం గుంపు నేటి మధ్యాహ్నం దక్షిణ బొంబాయి లోని డొంగ్రీ పోలీస్ స్టేషన్ పై రాళ్ళు రువ్వినసంఘటనలో ఏడుగురు పోలీసు అధికారులు 13 మంది కానిస్టేబిల్స్‌కు గాయాలు తగిలాయి.

అంతకుముందు మొహర్రం సందర్భంలో షియా సున్నీల మధ్య జరిగిన ఒక కొట్లాటలో నిర్బంధింపబడిన నలుగురు వ్యక్తులను విడుదలచేయవలసినదిగా ఈ గుంపు పోలీసులను కోరేందుకు స్టేషన్ ఎదుట గుమిగూడారని పోలీసువర్గాలద్వారా తెలియచున్నది.

అయిదారు వేల మంది షియాలు గుండెలు బాదుకుంటూ వీధులల్లో ఉరేగూ తూండగా, సున్నీలు అందుకు అభ్యంతరం తెలుపడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ ప్రారంభమైనదనీ పోలీసులు జోక్యం కలుగజేసుకొని సర్దుబాటు చేసేందుకు ప్రయత్నించగా వారిపై ప్రదర్శకులు, రాళ్లు ఖాళీ సీసాలు ఉపయోగించారనీ, ఆ తరువాత ముసుగుతొడుక్కొని పోలీసులు వచ్చి లాఠీచార్జిచేసి గందరగోళం అదుపులోనికి తెచ్చారని ఈ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ సందర్భంలో అరెస్టుకావించబడిన నలుగురిలో ఒకరిని గాయాలతో చికిత్సకు ఆస్పత్రిలో చేర్చారు.

త్వరలోనే బోనస్ సంఘం సిఫార్సుల అమలు

ప్రధాని శాస్త్రి వాగ్దానం

న్యూఢిల్లీ, మే 12

ప్రభుత్వం నవరించిన రీతిగా లోనసు సంఘం సిఫారసులను కట్టుదిట్టంగా అమలుచేసేందుకు ప్రభుత్వం తొందరలోనే చర్యలు తీసుకోగలదని ప్రధాని శ్రీ శాస్త్రి కాంగ్రెసు పార్లమెంటరీపార్టీలో అన్నట్లు తెలుస్తున్నది.

శ్రీ అబిద్ అలీ ఫిర్యాదుపై త్వరలోనే తగిన చర్యలు తీసుకోగలమని ప్రధాని హామీ యిచ్చినట్లు అన్నారు

నేటి రాత్రి నేటి రాత్రి

అత్యుత్తమ కుటుంబ గాథాచిత్రమని ప్రేక్షకులు ఏకగ్రీవంగా పొగడుచున్నారు

తారాగణం: డా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, నాగయ్య, భానుమతి, జమున, గీతాంజలి, రమణారెడ్డి, నాగభూషణం, రామకృష్ణ, జేబీ షకీలా.

సంగీతం: కె. వి. మహదేవన్

ప్రభాత్ హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 10-30, 2-15, 6-00, 9-30.

ముందుగా మీ సీట్లు బుక్ చేసుకోండి.

రాజరాజేశ్వరి- వరంగల్ — ఆశోక్- నిజామాబాద్

నాగేశ్వర- కొత్తగూడెం

—ఈ స్టిండియా రిలీజ్.

నేడే చూడండి! నేడే చూడండి!

హైదరాబాద్ మూవీస్

కీలుబొమ్మలు

దర్శకత్వం: సి.యస్ రావు — నిర్మాత: పి. గంగాధర రావు



సాగర్ ✦ ప్యారడైజ్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.

—వాణి రిలీజ్.

Found Printed and published by N. Narasimha Reddy M.A. for Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad (A.P.)